GST NO: 36ACPPF9587L2ZM
TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 159 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 ఆదివారం 07 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్



STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL




# నిమజ్జన పూర్తి



## శోభాయమానంగా గనేశ్ నిమజ్జనోత్సవం
## ట్యాంక్ బండ్ పరిసరాల్లో పండగశోభ
## మధ్యాహ్నానికి బడా గణేశ్ నిమజ్జన పూర్తి

హైదరాబాద్, సెప్టెంబర్6(సమయ జ్యోతి):

వినాయ నిమజ్జన ఘట్టం కన్నుల పండువగా సాగింది. కేరింతలు, డ్యాన్సులు, భక్తి పారవశ్యం మధ్య చిందులేస్తూ సాగరతీరానికి సాగినయాత్ర కనువిందు చేసింది. ఉదయం మొదలైన శోభాయాత్ర రాత్రి వరకు కొనసాగింది. ఈ క్రమంలో తెలుగు రాష్టాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన పక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద నిమజ్జనోత్సవాన్ని చేపట్టారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల జయజయధ్వానాల మధ్య మహాగణపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు వినాయకుడికి ఉత్సవ సమితి నిర్వాహకులు తుది పూజలు నిర్వహించారు. ఇక ఈ ఉదయం 7 గంటలకు బడా గణేశ్ శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది. రాజ్‌దూత్ సర్కిల్, -టె-లిఫోన్ భవన్, తెలుగుతల్లి ÷-లఫైఓవర్ మీదుగా వినాయకుడు ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో శోభాయాత్ర మార్గంతోపాటు- ఎన్టీఆర్ మార్గ్‌లో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. ఖైరతాబాద్ మహా గణపతికి నభూతో నభవిష్యతి అనేలా కనివినీ ఎరుగని రీతిలో భక్తజనం ఘనంగా వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఏర్పాటు- చేసిన బాహుబలి క్రేన్ పాయింట్ 4 దగ్గర బడా గణపతి నిమజ్జనం అనుకున్న సమయానికే ప్రశాంతంగా ముగిసింది. వేలాది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మళ్లీ తిరిగి రావయ్యా వినాయకా.. అంటూ వైభవోపేతంగా సాగనంపారు.నిమజ్జనానికి ముందు ఉత్సవ సమితి సభ్యులు శాస్త్రోక్తంగా తుదిపూజలు నిర్వహించారు. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఖైరతాబాద్ బడా గణపతి భక్తులకు దర్శనమిచ్చాడు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ విగ్రహం విశేషంగా ఆకట్టుకుంది. ఇది ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాల 71వ సంవత్సరం. కోట్లాది మంది భక్తులను నవరాత్రుల్లో బడా గణేషుని దర్శనం చేసుకుని పరవశించిపోయారు.

# నిమజ్జనోత్సవాల్లో సిఎం రేవంత్

## ఆకస్మికంగా వచ్చి పరిశీలించిన సిఎం
## భక్తులకు అభివాదం చేస్తూనే సూచనలు



హైదరాబాద్, సెప్టెంబర్6(సమయ జ్యోతి):

హుస్సేన్ సాగర్ వద్ద నిమజ్జనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా పరిశీలించారు. భక్తులు, సందర్శకులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి వేదికపై నుంచి భక్తులకు అభివాదం చేశారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులతో కలిసి నినాదాలు చేశారు. క్రేన్ నెం.4వద్ద నిమజ్జనాలను పరిశీలించారు. నిమజ్జనం ఏర్పాట్లను కలెక్టర్ హరిచందన సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా విధుల్లో పాల్గొన్న అన్ని విభాగాల సిబ్బందిని సీఎం అభినందించారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. ముందస్తు సమాచారం లేకుండా సాదాసీదాగా సీఎం రేవంత్‌రెడ్డి హుస్సేన్ సాగర్ వద్ద ప్రత్యక్ష కావడంతో భక్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా హుస్సేన్ సాగర్ వద్దకు సీఎం వచ్చి ఏర్పాట్లను పరిశీలించడం పట్ల భాగ్యనగర్ ఉత్సవ్ సమితి ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. నగర వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్ వద్ద జరుగుతున్న గణేష్ నిమజ్జనాల వేడుకను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్వయంగా ట్యాంక్‌బండ్‌కు సీఎం వచ్చినట్లు- సమాచారం. నిమజ్జనాల నేపథ్యంలో అధికారులు చేసిన భద్రత ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. అనంతరం ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సాధారణ వ్యక్తిగా ట్యాంక్ బండ్ వద్దకు వచ్చి నిమజ్జనం ఏర్పాట్లు- పరిశీలించారు. రేవంత్ రెడ్డి రావడంతో భారీగా ప్రజలు తరలివచ్చారు. ప్రజలకు అభివాదం చేస్తూ.. ముందుకు కదిలారు. అత్యంత తక్కువ సంఖ్యలో భద్రత సిబ్బందితో.. మూడు కార్ల ఎస్కార్ట్‌తో సీఎం ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు.

# కమిషన్లు రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు

## కాళేశ్వరంతో కమిషన్లు లాగారు రాష్ట్రాన్ని అప్పుల
## కుప్పగా చేసారు మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు

వనపర్తి, సెప్టెంబర్6(సమయ జ్యోతి):



కల్వకుంట్ల కుటుంబం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలకు ఇళు కడితే కమిషన్లు రావని కాళేశ్రం కట్టారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పుల భారం ప్రజలపై మోపిందని ఆక్షేపించారు.

# రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు



## జిఎస్టీ శ్లాబులపై నిర్మలా సీతారామన్ వివరణ ధరలు
## దిగివచ్చి..సామాన్యులకు మేలుచేస్తుందని వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 (సమయ జ్యోతి):

జిఎస్టి శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా ఈ శ్లాబుల విధానం బిజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ- తీసుకున్నదని శనివారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నాలుగు శ్లాబుల విధానంపై ప్రతిపక్ష పార్టీలు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆమె శనివారం అన్నారు. మిగతా 2లో

# ఆపరేషన్ సిందూర్ మూడ్రోజుల్లో ముగియలేదు

## ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఆసక్తిక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, సెప్టెంబర్6(సమయ జ్యోతి):

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టడం, ముగించడంపై ఆర్మీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్ అందరూ అనుకున్నట్లు- మూడు రోజుల్లోనే ముగిసిపోలేదని, చాలా రోజులు కొనసాగిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. దిల్లీలో 'ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్థాన్' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు.

# ట్రంప్‌కు మోడీ మరో షాక్?

## ఐక్యరాజ్యసమితి సమావేశాలకు దూరం

న్యూఢిల్లీ, సెప్టెంబర్6(సమయ జ్యోతి):



అమెరికా అధిక టారిఫ్‌ల వేళ భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరులో అమెరికాలో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కావాల్సి ఉన్న విషయం తెలిసిందే. అయితే, ఈ సమావేశాలకు మోదీ హాజరు కావడం లేదని తెలిసింది. ఆయనకు బదులు విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఈ సమావేశాల్లో ప్రసంగించనున్నట్లు తాజా సమాచారం.

# కమిషన్లు రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు

## కాళేశ్వరంతో కమిషన్లు లాగారు

## -రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసారు

## మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు

**వనపర్తి,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

కల్వకుంట్ల కుటుంబం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని కాళేశ్రం కట్టారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పుల భారం ప్రజలపై మోపిందని ఆక్షేపించారు. శనివారం వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలం మంగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం నెల నెల వడ్డీలు కడుతూనే.. అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెడ్లలా ముందుకు తీసుకుపోతున్నామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పేదవారిని ఓటు- బ్యాంకుగా మాత్రమే చూశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని.. పాత రేషన్ కార్డుల్లో 17 లక్షల మంది పేర్లను చేర్చామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరానికి రెండువేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చి ఉంటే అందరికీ ఇళ్లు వచ్చేవని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇళ్లు కడితే కమీషన్లు రావని తెలిసి మాజీ సీఎం కేసీఆర్ ఇళ్లను కట్టలేదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కడితే కమీషన్లు వస్తాయని తెలిసి ఆ ప్రాజెక్టును చేపట్టారని విమర్శించారు. కాళేశ్వరంలో కేసీఆర్ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. రాబోయే మూడు విడతల్లో ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిచ్చి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

# రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు

మొదటిపేజీ తరువాయి

నాలుగు శ్లాబుల విధానం కాస్తా.. తాజాగా జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో 5, 18 శాతం శ్లాబులకి తగ్గిస్తూ.. గతంలో ఉన్న 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ శ్లాబులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. తాజాగా ఈ విషయంపై నిర్మలా సీతారామన్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'సామాన్యులపై దృష్టిసారించి సంస్కరణలు చేపట్టాము. సామాన్యుడు వినియోగించే వస్తువులపై విధించే పన్నుపై సమీక్షించాము. ఈ సంస్కరణల వల్ల రేట్లు- బాగా తగ్గనున్నాయి' అని ఆమె అన్నారు. ఇకపోతే జీఎస్టీ లో సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు లేఖ రాసినట్లు- చెప్పారు. పన్ను రేట్లను సవరించాలనే దానిపై రాష్ట్రాలు అభిప్రాయాలు చెప్పినప్పటికీ.. అవన్నీ సామాన్యుడికి ప్రయోజనం కలిగించేవేనని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రజలకు ఎంతో దోహదపడతాయన్నారు. జీఎస్టీ రేట్లలో మార్పునకు మద్దతు తెలియ జేసినందుకు ప్రతి ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలియజేశా. ఎన్ని తీవ్రమైన చర్చలు, వాదనలైనా చేయవచ్చు. చివరకు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలతో దేశ ప్రజలకు ఉపశమనం కలిగింది. ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లేఖ రాశానని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూర్చే సవరణలే ఉన్నాయని, వీటికి వ్యతిరేకంగా మాట్లాడే అవకాశమే లేదన్నారు. దేశ ప్రయోజనాల కోసం అందరూ ఒక్కతాటిపైకి రావడం సంతోషకర విషయమన్నారు.రేట్ల తగ్గింపుపై రాష్ట్రాలు ఎప్పుడూ అనుకూలంగానే ఉంటాయని, అయితే, వారి ఆందోళనంతా రాబడిలో కోతపైనే ఉంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. తాజా తగ్గింపుతో రాష్ట్రాలకే కాకుండా కేంద్రం కూడా ఆదాయం కోల్పోతుందన్న విషయం వారికి చెప్పాను. రేట్లు- తగ్గితే ప్రజలు కొనుగోలు చేస్తారు. తద్వారా కోల్పోయిన ఆదాయాన్ని ప్రభుత్వాలు భర్తీ చేసుకోవచ్చు. ఈ విషయంతోనే ఏకాభిప్రాయం కుదిరిందని కేంద్ర మంత్రి వివరించారు. ఇదిలాఉంటే, ఇటీవల తీసుకున్న జీఎస్‌టీ- కొత్త రేట్లు- సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్న విషయం తెలిసిందే.

# ఉత్తరాది వరదలను జాతీయ విపత్తుగా గుర్తించాలి

## ఆ మేరకు ఆయా రాష్ట్రాల్లో సహాయ,పునరావాలు చేపట్టాలి

## కేంద్రానికి సిపిఎం ప్రధానకార్యదర్శి బేబీ డిమాండ్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్6 (సమయ జ్యోతి):**

ఉత్తర భారతదేశంలో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి అసాధారణ పరిస్థితిపై సీపీఐ(ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన చేశారు. ఈ భారీ విపత్తును ఎదుర్కోవడంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. సహాయ, పునరావాస చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభావిత రాష్ట్రాలన్నింటిలోనూ సీపీఐ(ఎం) బృందాలు చురుగ్గా పనిచేస్తున్నాయని, ఆయా రాష్ట్రాల్లో సహాయక చర్యల్లో పాల్గొనాలని సీపీఐ(ఎం) తన కార్యకర్తలందరికీ పిలుపునిచ్చింది. బాధిత ప్రజలకు సహాయం అందించడానికి నిధులు సేకరించాలని సీపీఐ(ఎం) పిలుపునిచ్చింది. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ భారీ వర్షాలు, వరదలు మరియు కొండచరియలతో అతలాకుతలమవుతున్నాయని తెలిపారు. ఈ తీవ్ర విపత్తులో ప్రాణనష్టం సంభవించడం పట్ల సీపీఐ(ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పంజాబ్ అత్యంత ప్రభావితమైందని, రాష్ట్రంలోని 23 జిల్లాలు వరదల బారిన పడ్డాయని పేర్కొన్నారు. నివేదికల ప్రకారం, రాష్ట్రంలోని 1655 గ్రామాల్లోని సుమారు 3 లక్షల ఎకరాల పంటలు పాక్షికంగా లేదా పూర్తిగా మునిగిపోయాయని, 4 లక్షలకు పైగా ప్రజలు ప్రత్యక్షంగా ప్రభావితమైనట్లు- పేర్కొన్నారు. అనేక ఆనకట్టల నుండి విడుదల చేయబడిన మిగులు నీటితో పాటు- భారీ వర్షాలు బియాస్, స-÷-లటె-జ్, రావి మరియు ఘగ్గర్ నదులు పొంగిపొర్లాయని తెలిపారు. ఫలితంగా వరద పంజాబ్, హర్యానాలలోని పంటలకు తీవ్ర నష్టం కలిగించిందని తెలిపారు. హర్యానాలో 12 జిల్లాల్లోని 1,402 గ్రామాలలో విస్తరించి ఉన్న దాదాపు 2.5 లక్షల ఎకరాల్లో పంటలు పూర్తిగా నాశనమయ్యాయని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో కుండపోత వర్షం, వరదల కారణంగా వేల ఎకరాల వరి నేలకొరిగిందని, 170 మందికి పైగా మరణించినట్లు- సమాచారముందని తెలిపారు. రాజస్థాన్, ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలలో కూడా విస్తృత నష్టం జరిగిందని పేర్కొన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో 320 మందికి పైగా మరణించడంతో పాటు-, చాలా మంది గల్లంతు అయినట్లు- సమాచారముందని తెలిపారు. ప్రజా మౌలిక సదుపాయాలు, భూమి మరియు ఇళ్ళు, పశువులు, పండ్ల చెట్లు-, నిలబడి ఉన్న పంట వాహనాలు, గోశాలలు భారీగా ధ్వంసం అయ్యాయని తెలిపారు. సిమ్లా మరియు కులులోని ఆపిల్ తోటలు నాశనమయ్యాయని, దాదాపు 25,000 ఎకరాల ఉద్యానవన భూమికి నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు. ఉత్తరాఖండ్ కూడా ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో చాలా మంది గల్లంతు అయినట్లు- నివేదికలు వెలువడ్డాయని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# గేమ్ ఛేంజర్ కానుందన్న మంత్రి తుమ్మల

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని, రూ.3,500 కోట్లతో ఈ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ రూపకల్పనలో జాప్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. దంసలాపురం ఎగ్జిట్ ఎ÷-లాన్‌లో ముందు లేకపోవడం వల్లనే పనుల్లో జాప్యం జరిగిందన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎగ్జిట్ పనులు తో పాటు- మున్నేరు బ్రిడ్జి రైల్వే ÷-లఫైఓవర్ నిర్మాణ పనులు కూడా నవంబర్ నాటికి కావాలన్నారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హైటెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్నిపనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి -జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడు తుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం- దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబి త్వరగా పూర్తిచేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరుపై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు వేస్తే రైతులకు ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు- చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున్ సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు- ఉన్నందున 365 రోజుల పాటు- హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని, రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జితో పాటు- ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ- ఛైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్అండ్‌బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్‌డిఒ నర్సింహారావు, కార్పొరేటర్లు కమర్తపు మురళి, రావూరికరుణ సైదుబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేశ్ రెడ్డి,వ డ్డెబోయిన నర్సింహారావు, బ్రహ్మారెడ్డి, ఏడుకొండలు, అంజిరెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# 'సైమా' వేదికపై 'కమిటీ కుర్రోళ్లు'

## జైత్రయాత్ర... నూతన నిర్మాతగా నిహారికకు అవార్డు

గత ఏడాది ఆగస్టు 9న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం, కమర్షియల్‌గా ఘన విజయం సాధించడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు సైతం అందుకుంది. ఇప్పుడు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై వరుస అవార్డులతో మరోసారి వార్తల్లో నిలుస్తోంది. సైమా పురస్కారాలతో తొలి ఫీచర్ ఫిల్మ్ నిర్మాతగా నిహారిక కొణిదెల తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు.ఇప్పటికే ఈ చిత్రానికి పలు గౌరవాలు దక్కాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో జాతీయ సమైక్యతపై ఉత్తమ చిత్రంగా నిలిచింది. అలాగే, దర్శకుడు యదు వంశీ ఉత్తమ తొలి దర్శకుడిగా అవార్డు అందుకున్నారు. దీనితో పాటు గామా అవార్డుల్లోనూ నిహారిక (ఉత్తమ నూతన నిర్మాత), యదు వంశీ (ఉత్తమ నూతన దర్శకుడు) పురస్కారాలు గెలుచుకోవడం విశేషం.పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్లపై నిర్మించిన ఈ చిత్రం కేవలం రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కింది. థియేట్రికల్, నాన్-థియేట్రికల్ హక్కుల ద్వారా మొత్తంగా రూ.24.5 కోట్లకు పైగా వసూళ్లు సాధించి నిర్మాతలకు భారీ లాభాలను తెచ్చిపెట్టింది. యదు వంశీ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి అనుదీప్ దేవ్ సంగీతం అందించారు.

# ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు

## కోటి రూపాయల కలశంతస్కరణ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు పడ్డారు... ఏకంగా కోటి రూపాయలు విలువ చేసే కలశాన్ని ఎత్తుకుపోయారు..! ఈ ఘటన ఈ నెల 2వ తేదీన జరిగిందని పోలీసులు తెలిపారు. ఎర్రకోట పార్కులో నిర్వహించిన జైన మతపరమైన ఆచారం నుండి ఒక అమూల్యమైన కలశం మాయమైంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా ఈ మత ఆచారానికి వచ్చిన సమయంలో ఈ విషయం వెలుగుచూసింది. ఆయనను స్వాగతిస్తున్న సమయంలో ... కలశం కనబడలేదు. వ్యాపారవేత్త సుధీర్ జైన్ ప్రతిరోజూ పూజ కోసం ఆ కలశాన్ని తీసుకువచ్చేవారని పోలీసులు తెలిపారు. ఢిల్లీ పోలీసుల కథనం మేరకు ... కలశాన్ని దొంగిలించిన నిందితుడి కదలికలు సీసీటీ-వీ ఫుటేజీలో రికార్డయ్యాయి. పోలీసులు నిందితుడిని కూడా గుర్తించారు. త్వరలోనే అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఎర్రకోట సముదాయంలోని జైన సమాజం ఆధ్వర్యంలో కలశ పూజ ఆచారం ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 9 వరకు కొనసాగుతుంది. ఇదే అదునుగా భావించిన దొంగలు కోట్ల రూపాయల విలువైన కలశాన్ని దొంగిలించారు. ఇందుకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలతో ప్రయత్నాలు ప్రారంభించారు. దొంగిలించిన కలశం చాలా విలువై నదని, దాని విలువ దాదాపు కోటి రూపాయలు ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. మొత్తం కలశం బంగారం, వజ్రాలతో పొదిగి ఉందని, ఇది 760 గ్రాముల బంగారంతో తయారు చేసిందని చెబుతున్నారు. కలశంపై 150 గ్రాముల వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలు పొదిగి ఉన్నాయని సమాచారం. ఇంత విలువైన కలశం దొంగతనం కలకలం సృష్టించింది. దీనికి ముందు కూడా ఎర్రకోట వద్ద భద్రతా లోపం బయట పడింది. ఆగస్టు 2న, ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు బాంబును గుర్తించలేకపోయినప్పుడు ఒక కేసు వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ పోలీసుల కథనం ప్రకారం ... ఆగస్టు 2న స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల రిహార్స్‌లో భాగంగా మాక్ డ్రిల్ కోసం స్పెషల్ సెల్ బృందం సాధారణ దుస్తుల్లో వచ్చింది. వారు తమతో పాటు- నకిలీ బాంబును తీసుకుని ఎర్రకోటలోకి ప్రవేశించారు. కానీ ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు ఆ బాంబును గుర్తించలేకపోయారు. అప్పుడు నిర్లక్ష్యం కారణంగా పోలీసులను కూడా సస్పెండ్ చేశారు. ఇప్పుడు దొంగతనం సంఘటన వెలుగులోకి వచ్చింది.

# గుంతలు పూడ్చిన పంచాయతీ అధికారులు

**పిట్లం (సమయ జ్యోతి రిపోర్టర్) సెప్టెంబర్ 6**

పిట్లం. కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో విద్యాధర కాలనీలో వర్షాల కారణంగా రోడ్డుపై ఏర్పడిన గుంతలను పిట్లం గ్రామపంచాయతీ అధికారులు పూర్తి చేశారు గ్రామపంచాయతీ కార్యదర్శి బలరాం దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి శనివారం మొరం వేయించి గుంతలను పూల్చడం చేశారు కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారుఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి ఇమ్రోజ్ తదితరులు పాల్గొన్నారు



# సెంటర్ లైటింగ్ కొత్తవి బిగించిన లైటింగ్ పనులు

**పిట్లం. (సమయ జ్యోతి రిపోర్టర్) సెప్టెంబర్ 6**

పిట్లం కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో నీ పలు కాలనీలో చౌరస్తాలలో గతంలో బిగించిన బిగించిన సెంట్రల్ లైటింగ్ వెలగకపోవడంతో వాటిని తొలగించి కొత్తవి బిగించడం జరిగిందని పిట్లం గ్రామపంచాయతీ కార్యదర్శి బలరాం తెలిపారు గత నెలల నుండి లైటింగ్ వెలగకపోవడంతో గ్రామ ప్రజలకు చాలా బంది పడ్డారు కొత్తగా బిగించడం ద్వారా గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు గ్రామంలోని పలు కాలనీ అసలు గ్రామపంచాయతీ కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు



# వన్వాట్ ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం డా. సర్వరాజ్, అంకోలి.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్**

రూరల్ ఆదిలాబాద్ మండలం లోని అంకోలి ఆసుపత్రి పరిధిలోని మామిడిగూడ సబ్ సెంటర్ లో గల వన్వాట్ ఆశ్రమ స్కూల్ నందు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్టు డా సర్ఫరాజ్ ఒకప్రకటనలో తెలిపినారు,79మంది విద్యార్థులకు పరీక్షలు జరిపి జ్వరం తో ఉన్న ముగ్గురికి రక్తపుతాలు తీసి ర్యాపిడ్ టెస్ట్ కూడా చేసి మందుగోళీలు ఇవ్వడమైనది మిగిలిన పిల్లలకు సర్ది, జలుబు,, దగ్గు, ఉన్నవారికి మందులు ఇచ్చినారు, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గూర్చి హెల్త్ సూపర్వైజర్ బి. సుభాష్ పిల్లలుకు చెప్పడం జరిగినది, కార్యక్రమం లో బొమ్మెత సుభాష్, హెల్త్అసిస్టెంట్స్ ఇందుబాయి, పవార్ ప్రేమ్ సింగ్, ఆశా సుమిత్ర, పాఠశాల హెడమాస్టర్ వెంటటేశ్వర్ రావు, స్కూల్ సిబ్బంది నారాయన్, కిషన్, లింగన్న,స్కూల్ ఏ ఎన్ ఎం సుశీల, విద్యార్థులు పాల్గొన్నారు.



# నాయకపోడ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తరపున సన్మన కార్యక్రమం

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 06.**

స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి పొందిన సూర్యండ్ల బాపయ్య , పట్నం ముత్యం మరియు కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు పొందిన చుంచు పోశెట్టికు అదేవిధంగా నాయకపోడు ఉద్యోగ సంఘ అధ్యక్షుడు ముచ్చిండ్ల రవికుమార్ కు మరియు గుండంపల్లి సాయన్న కు నాయకపోడ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తరపున సన్మానించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో నాయకపోడ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు కే.భీమేశ్వర్, శివశంకర్, భూమన్న లింగన్న, కే.నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ లో ఘనంగా ప్రారంభమైన గణేష్ శోభాయాత్ర

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 06.**

నిర్మల్ పట్టణంలోని బుధవారపేట్ గణేశ మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, గణేష్ నిమజ్జన శోభాయాత్రను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# వినూత్న ప్రచారం అవగాహన సదస్సు అడ్వకేట్ శ్రవణ్ కుమార్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్**

ఈరోజు ఉదయం గణపతి విగ్రహాల శుభ యాత్రలో ప్రతి భక్తులకు మధ్యలో బాలల సంరక్షణ మరియు చైల్డ్ వెల్ఫేర్ చట్టాలపై నూతి మీద గణపతి దగ్గర సమావేశం లో ముఖ్యఅతిథి గా ప్రముఖ న్యాయవా శ్రావణ్ నాయక్ బాలల హక్కులు పై అవగాహన కల్పించారు. బాల కార్మికుల నిర్మూలన, బాల్య వివాహం , ఫోక్సో, పై తదితర అంశాలపై, ప్రముఖ న్యాయవాది జాదవ్ శ్రవణ్ నాయక్ మాట్లాడడం జరిగింది, ఈ ఈ కార్యక్రమంలో యువజన సంఘాలు నాయకులు కృష్ణ. గణేష్, పడాల రవీందర్. ఎన్జీవో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## బీసీ డిక్లరేషన్ ప్రకటించిన వేదిక పైనే, 15న కామారెడ్డి పట్టణంలో

# కాంగ్రెస్ బహిరంగ సభా ఏర్పాట్లు

**సమయజ్యోతి న్యూస్ కామారెడ్డి బ్యూరో**

ఈనెల 7న కామారెడ్డి పట్టణంలో ఇన్చార్జి మంత్రి సీతక్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కామారెడ్డి పట్టణంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించ నున్నారు. ఈనెల 15న కామారెడ్డి లో నిర్వహించనున్నబహిరంగ సభలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధిరామయ్య, జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొనే అవకాశం ఉందని ప్రవక్త సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిన విధంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి శాసనసభ సమావేశాల్లో బిల్లు పై ఏకగ్రీవ తీర్మానం చేసి, గవర్నర్ కు పంపించడం జరిగిందని,



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బలహీన వర్గాల సోదరుల ఆశలు నెరవేరుస్తూ ఎన్నికల్లో వారికి 42శాతం రిజర్వేషన్ తో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు పెట్టుకున్న నమ్మకం నిలుపుకుందని అన్నారు. నాడు కులగనన సర్వే జరుగుతుంటే, బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు తమ వివరాలు ఇవ్వద్దని బహిరంగంగా పిలుపునిచ్చారు. వివరాలను ఎలా ఇస్తాం? ఎవరికి పడితే వారికి ఎలా ఇస్తాం?" అంటూ మాట్లాడారు. ప్రతిపక్ష నాయకులు ప్రజలను తప్పుదారి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బలహీన వర్గాల సంఘాలను పిలిచి మరి బహిరంగ సభ పెట్టి సంబరాలు జరుపుకుంటాం అన్నారు.

# బాధితుల పక్షాన న్యాయం కలెక్టర్..

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్వాతంత్ర సమర యోధుల కోటా కింద దొంతుల లలిత తండ్రి మేడిశెట్టి రాజయ్య పదేకరాల ప్రభుత్వ భూమి పట్టా పొందగా, వారు కజ్జాలో ఉండగానే కొందరు వ్యక్తులు అక్రమ పట్టారు. దీనిపై బాధితులు జిల్లా కలెక్టర్ ఆశ్రయించగా, కలెక్టర్ స్పందించి విచారణ జరిపి, చర్యలు గైకొన్నారు.

# రెండో రోజున కొనసాగుతున్న గణేష్ నిమజ్జనాలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలో శనివారంతో రెండో రోజున గణేష్ నిమజ్జన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సిఐ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బాల్కొండ ఎస్సై శైలేందర్, మెండోరా ఎస్సై సుహాసిని, బందోబస్తు నిర్వహిస్తున్నారు.



# పాక్‌లో అట్టహాసంగా వినాయక నిమజ్జనాలు

**కరాచీ,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

ప్రస్తుతం దేశవ్యాప్తంగా గణపతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఎవరి శక్తి కొలదీ వారు వినాయక మండపాలను ఏర్పాటు- చేసుకుని పూజించారు. అనంతరం వినాయక నిమజ్జనాలను కూడా ఘనంగా నిర్వహిస్తున్నారు. మన దేశంలోనే కాదు.. పాకిస్థాన్ లో కూడా కొందరు హిందువులు వినాయక నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. అంతేకాదు.. వైభవంగా నిమజ్జన కార్యక్రమాన్ని కూడా పూర్తి చేశారు. పాకిస్థాన్‌లోని కరాచీలో గణపతి నవరాత్రి ఉత్సవాలను అక్కడి హిందువులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం భారీ వినాయక విగ్రహాన్ని ఓ ఆటోలో పెట్టి నిమజ్జనానికి తీసుకెళ్తున్నారు ఆ సమయంలో గణపతి బొప్పా మోరియా అంటూ సాంప్రదాయ ఢోల్ సంగీతానికి నాట్యం చేశారు. వారిని చూసి రోడ్డు మీద ఉన్న చాలా మంది ముస్లింలు ఆశ్చర్యపోయారు. ఆ ఘటనకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది.ఈ వైరల్ వీడియోను కేవలం మూడు రోజుల్లోనే కోట్ల మంది వీక్షించారు. 14 లక్షల మందికి పైగా ఈ వీడియోను లైక్ చేసి తమ స్పందనలను తెలియజేశారు. అన్ని ధర్మాలకు చోటివ్వడం మానవ ధర్మం అని ఒకరు కామెంట్ చేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు పొందిన రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మ కళను, హెచ్ఎం స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థితో కలిసి సన్మానించి, అభినందనలు తెలిపారు.



# మహాత్మ జ్యోతి పూలే గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 06 బజార్ హత్నూర్**

ఇచ్చోడ మండలం కేంద్రం లోని మహాత్మ జ్యోతి బాపులే గురుకుల పాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవం లో భాగంగా శని వారం నాడు నర్సాపూర్ (బాలుర )ఇచ్చోడలో విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి తరగతి లలో విద్యాబోధన జరిపి తర్వాత తమ స్వీయ అనుభవాలను విద్యార్థులు, ఉపాధ్యాయులతో పంచుకొన్నారు తర్వాత ఉపాధ్యాయులలను ఘనంగా సన్మానించారు. పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ రత్నపురం నారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు విద్య యొక్క గొప్పతనాన్ని వివరించారు. విద్యార్థులు టీచర్ డే ఆకృతి కూర్చునారు ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు



# గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలు పంపిణీ చేసిన కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యం అవుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు. రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో చాలా కీలకమని, ప్రభుత్వ భూముల సంరక్షణ, ప్రైవేటు పట్టా భూముల రికార్డుల నిర్వహణ, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారీ వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని తెలిపారు. జిల్లాలో గ్రామ పంచాయతీలకు గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించిందని, వీరు క్షేత్రస్థాయిలో ప్రజలకు నిబంధనల ప్రకారం మెరుగైన సేవలు అందించాలని, ఎక్కడా అవకతవకలకు పాల్పడటానికి వీలు లేదని స్పష్టం చేశారు.సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని , గ్రామ పాలన అధికారుల పనితీరు నిరంతరం పర్యవేక్షిస్తామని వివరించారు. 3 సంవత్సరాల తర్వాత రెవెన్యూ శాఖకు



గ్రామ పాలన అధికారుల రూపంలో విఆర్ఓ, విఆర్ఏ, జూనియర్ అసిస్టెంట్లు తిరిగి మాతృ శాఖ (రెవెన్యూ) రావడం జరుగుతుందని అన్నారు. నేడు నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు.

GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332

సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# ట్రంప్‌కు పట్టిన దెయ్యం దిగివచ్చేలా చేయాలి !

ఎవరు తవ్వుకున్న గోతిలో వారే పడతారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ఇది బాగా సరిపోతుంది. టారిఫ్‌లు పెంచి ప్రపంచాన్ని లొంగదీసుకుందామనుకున్న ట్రంప్‌కు అనూహ్యంగా ఎదురుదెబ్బలు తాకుతున్నాయి. ఎంతగా అంటే అమెరికాను ధిక్కరించేంతగా. తొలుత చైనా గట్టిగానే ఎదిరించింది. ఇప్పుడు భారత్ కూడా మాట్లాడకుండా చెవి మెలిపెట్టింది. నీ లెక్కేంత అన్న తీరులో భారత్ చర్యలు ఉంటున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలును అడ్డం పెట్టుకుని టారిఫ్‌లు విధించడం ద్వారా ఇప్పుడు అమెరికా ఏకాకి అయ్యింది. షాంఘై సదస్సు తరవాత ట్రంప్‌లో అసహనం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. భారత్, చైనా,రష్యాలు ఏకమయ్యాయని, భారత్‌ను దూరం చేసుకున్నానని వలపోస్తున్నాడు. ఆ వలపోత ఏదో ముందే ఉండాలి. బెదరించి టారిఫ్‌లు విధిస్తే భారత్ లొంగుతుందని అనుకున్నాడు. అందుకే భారత్ మాట్లాడకుండా సమాధానం ఇస్తోంది. రష్యానుంచి బరాబర్ ఆయిల్ కొనుగోలు చేస్తామని తేల్చింది. కేంద్రమంత్రులు హర్దీప్ సింగ్, నిర్మలా సీతరామన్‌లు కూడా రష్యా చమురు కొనుగోళ్లను సమర్థించారు. అలాగే అమెరికా బెదిరింపు లకు తలొగ్గేది లేదని తేల్చారు. ఈ క్రమంలో ట్రంప్ నిర్వేదంలో ఉన్నాడు. తాను అనుకున్న దానికన్నా భారత్ భిన్నంగా ఉందన్న విషయం ఇప్పుడిప్పుడే అవగతం అవుతోంది. నిజానికి భారత్ తలచుకుంటే అమెరికా దెబ్బతినడం ఖాయం. అక్కడ ఉన్న టెక్కీలు భారత్‌కు తిరిగివస్తే నష్టపోయేది అమెరికాయే. మరో విషయం ఏమంటే మొన్నటి ఎన్నికల్లో ఎన్నారైలు అంతా గంపగుత్తగా ట్రంప్‌కు ఓటేశారు. ఈ కృతజ్ఞత కూడా ట్రంప్‌కు లేకుండా పోయింది. అక్కడున్న మేధావులంతా భారతీయులే అని కూడా ట్రంప్ గుర్తించ కుండా టెక్కీలపై ఆంక్షలు విధిస్తున్నాడు. ఈ విషయం గుర్తించకుండా ట్రంప్ కర్రపెత్తనం చేయబోయారు. ప్రస్తుతం క్లిష్టమైన సమయం నడుస్తున్నది. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అచ్చోసిన ఆంబోతులా టారిఫ్ దురాక్రమణ చేపట్టాడు. ఇలాంటి నేపథ్యంలో తియాన్‌జిన్ సమావేశం ట్రంప్ దృష్టిని ఆకర్షించింది. ఇదో రకంగా ట్రంప్‌కు వ్యతిరేకంగా జరిగిందా అన్న రీతిలో మూడు ప్రధాన దేశాలు ఐక్యతను చాటాయి. ట్రంప్ టారిఫ్‌లపై రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా విరుచుకు పడ్డారు. ఇది ఏకపక్షమని అన్నారు. చైనా, భారత్ లాంటి దేశాలను దూరం చేసుకోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. అమెరికా నాయకత్వం ప్రపంచ వ్యవస్థకు మరింత వేగవంతమైన తక్షణ ప్రతిస్పందన కావాలనే హడావుడి చేస్తోంది. షాంఘై సదస్సు ఏం సాధించిందన్న దానికి ట్రంప్ అంతర్మథనం అద్దం పడుతుంది. ఈ మార్పు నిస్సందేహంగా ఒక బహుళ ధృవ ప్రపంచం అవసరాన్ని తెరపైకి తీసుకుని వచ్చింది. తియాన్‌జిన్ రేవు పట్టణం షాంఘై సహకార సమితి శిఖరాగ్ర సమావేశానికి ఘనంగా ఆతిథ్యమిచ్చింది. ఎస్.సి.వో తన పరిధిని విస్తరించుకుని ఆర్థిక సహకారం, సాంస్కృతిక సంబంధాలు, ఇంధన రంగాలను కూడా చేర్చుకుంది. 21వ శతాబ్ది సవాళ్లనూ అవకాశాలను ఎస్.సి.వో స్వీకరించిందని చెప్పడానికి సంకేతమా అన్నట్లు- చైనా ఇటీవలి కాలంలో సాధించిన ఆశ్చర్యకర పురోగమనాన్ని ప్రతిబింబించే ప్రదర్శన నిర్వహించింది. ఇండియా రష్యా నుంచి చమురు కొని ఎక్కువ లాభానికి అమ్ముకుంటున్నదనే సాకు ప్రధానంగా ముందుకు తెచ్చి భారత్, బ్రెజిల్ దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు దారుణంగా వేటు- వేశాయి. నిజానికి ట్రంప్ ఉన్మాదపూరితంగా తయారైనాడు. భారత దేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవంగా తయారైందనీ, దాంతో వ్యాపారం చేయడమంటే కోరి ఏకపక్ష వినాశనం కొని తెచ్చుకోవడమేననీ నోరు పారేసుకున్నాడు. సైనిక ఘర్షణల విరమణలో తన పాత్రకు భారత్ తగినంత గుర్తింపునివ్వలేదని కూడా ట్రంప్ కుదేలైపోయాడు. ఆయన సహాయకులొకరైతే రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడానికి భారత్ కారణమనేంత వరకూ వెళ్లారు. ఇవన్నీ ఎంత వరకూ నిజాలో ఎవరైనా ఊహించుకోవచ్చు. ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకునే విధంగా భారత్‌ను లొంగదీసు కోవడమే ఇక్కడ అమెరికా ప్రధానోద్దేశంగా ఉంది. బహుళ ధృవ ప్రపంచ దృశ్యం, సామర్థం, సత్తా ఏమిటో తియాన్‌జిన్ చూపెట్టింది. సీ జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్, నరేంద్ర మోడీలు అక్కడ వుండటం సుస్థిర ప్రపంచ వ్యవస్థను నొక్కి చెప్పింది. ప్రాంతీయ, ప్రపంచ భద్రతపై ఎస్.సి.వో కేంద్రీకరించింది. ఇజ్రాయిల్, అమెరికాల సైనిక దాడులను తీవ్రంగా ఖండించింది. అవి అంతర్జాతీయ చట్టాలనూ ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను ఉల్లంఘించేవిగా వున్నాయి. ఇరాన్ సార్వభౌమాధికారానికి తూట్లు పొడిచేవిగా జరిగాయని పేర్కొంది. తియాన్‌జిన్ సమావేశానికి ముందు మోడీ, జిన్‌పింగ్‌లు శిఖరాగ్ర సమావేశం జరిపినప్పుడే గాలి ఎటు- వీస్తున్నదీ స్పష్టమైపోయింది. భారత్, చైనాలు భాగస్వాము లేగానీ విరోధులు కాద న్నది ఉమ్మడి స్ఫూర్తిగా వచ్చిన ప్రధాన సందేశం. బహుళ ధృవ ప్రపంచం, వాణిజ్య స్వేచ్ఛను ప్రముఖంగా చెబుతూ న్యాయమైన, సహేతుకమైన పరస్పర అంగీకార యోగ్యమైన పరిష్కారాలను కనుగొనాలని ఈ రెండు దేశాలు అవగాహనకు వచ్చాయి. విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటన పేర్కొన్నట్టుగా ప్రపంచ వాణిజ్య సుస్థిరత సాధించడంలో ఉభయ దేశాల ఆర్థిక వ్యవస్థల పాత్రను ప్రస్తావించాయి. విధానపరమైన స్వీయ నిర్ణయాధికారాన్ని ఇరు దేశాలు పాటిస్తాయి. ఉమ్మడి ప్రయోజనాలు కాపాడుకునే దిశలో బహుముఖ సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని సీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. మొత్తం భారత్, చైనా సంబంధాలను సరిహద్దు సమస్యను బట్టి మాత్రమే నిర్ణయించరాదని కూడా ఆయన చెప్పారు. ఈ క్రమంలో విశాల భౌగోళిక దృష్టితో భారతదేశ ప్రయోజనాలను ట్రంప్ చూడటం లేదని తేలిపోయింది. ఆసియాలో బలాబలాల సమతుల్యతకు సంబంధించి భారత దేశం విలువేమిటో ఆయనకు తెలియలేదని అర్థమై పోయింది. భారత అమెరికా సంబంధాలను గమనిస్తున్న వారికి మాత్రం ఇది పెద్ద ఆశ్చర్యం కలిగించదు. ఇది ఎప్పుడో జరగవలసి వున్నదే. ఆపరేషన్ సిందూర్ తర్వాత ..కాల్పుల విరమణకు తానే కారణమంటూ ఉన్మాద పూరితంగా ట్రంప్ ఏకపక్షంగా చెప్పుకోవడం చూసినప్పుడే ట్రంప్ టెంపరితనం ప్రపంచానికి అర్థం అయ్యింది. ఇండియా, పాకిస్తాన్‌లను ఒకే గాటకట్టి చూడటం కూడా ట్రంప్ కుంచిత త్వానికి పరాకాష్టగా చూడాలి. అమెరికాతో వాణిజ్యంలో దానిపై ఆధారపడటాన్ని వదులుకోవడం వల్ల కలిగే పెద్ద దెబ్బను తట్టుకోవడానికి భారత్ సిద్ధం కావాలి. స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి. మనం అమెరికాపై ఆధారపడకుండా అవసరమైన మేర బతకడం నేర్చుకుంటే ట్రంప్‌కు పట్టిన దయ్యం దిగివస్తుంది.

# తెలంగాణ ప్రాంతానికి చెందిన సంఘసంస్కర్త రావి నారాయణరెడ్డి వర్ధంతి (సెప్టెంబర్ 7)



రావి నారాయణరెడ్డి, కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణ పోరాటంలో ముఖ్యుడు. ఆయన సంఘ సంస్కర్త, ఉదార ప్రజాస్వామ్యవాది. ఆంధ్రమహాసభ ప్రారంభించిన సాంస్కృతికోద్యమాన్ని క్రమానుగుణంగా వామపక్ష సాయుధ పోరాటంగా పరివర్తన చేసిన గొప్ప నాయకుడు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఆద్యునిగా కూడా ఆయనను పేర్కొనవచ్చు.యాదాద్రి - భువనగిరి జిల్లా భువనగిరి మండలం బొల్లేపల్లిలో 1908, జూన్ 5 న భూస్వామ్య కుటుంబంలో జన్మించారు .రావి నారాయణరెడ్డి తొలిదశలో ఆంధ్రమహాసభ, ఆంధ్రజనసంఘం ఏర్పరిచిన సాంస్కృతిక చైతన్యం వల్ల ప్రభావితమైనాడు నిజాం పరిపాలనలో తెలంగాణాలో రాజకీయ చైతన్యం లేని స్థితిలోనే ఆయన పోరాటాన్ని ప్రారంభించారు. రెడ్డి హాస్టల్ విద్యార్థిగా ఉండగానే అప్పటి నిజాం కళాశాల విద్యార్థి అయిన బద్దం యెల్లారెడ్డితో కలసి 1930 సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో కాకినాడ వెళ్లి మరీ పాల్గొన్నారు . 1931లో హరిజన సేవాసంఘాన్ని నెలకొల్పి దాని ప్రధాన కార్యదర్శి హోదాలో హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా 100 పాఠశాలలు ప్రారంభించారు. రెండు వసతి గృహాలను నిర్వహించారు . 1930లో బ్రిటిష్ ప్రభుత్వం మహాత్మా గాంధీని అరెస్టు చేయగా, దానికి నిరసనగా హైదరాబాద్‌లోని హస్మద్ గంజ్‌లో ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు . బ్రిటిష్ ప్రభుత్వం చేపట్టిన ప్రజావ్యతిరేక చర్యల్ని తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడారు . హైదరాబాద్ సంస్థానంలో బ్రిటిష్ అధికారిగా వ్యవహరించే బ్రిటిష్ రెసిడెంట్, తన గూఢచారుల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకుని, కొత్వాల్ రాజబహదూర్ వెంకట రామారెడ్డిని ఇంటికి పిలిపించి రావి నారాయణరెడ్డిని హెచ్చరించ వలసిందిగా సూచించాడు. పాతికేళ్ళ ప్రాయంలోపుగానే దేశభక్తి, రాజకీయ పోరాటం పట్ల దృఢచిత్తాన్ని ఏర్పరుచు కున్నాడు. 1931లో దేవరకొండలో జరిగిన రెండవ ఆంధ్ర మహాసభలకు తన తోటి విద్యార్థులను పోగుచేసి పాదయాత్రగా ఆంధ్రోద్యమాన్ని ప్రచారం చేస్తూ హైదరాబాద్ నుంచి దేవరకొండ చేరుకున్నారు . మహాసభల్లో చురుకైన పాత్ర వహించారు .నిజామాంధ్ర మహాసభలోని భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆర్యసమాజ్, హిందూ మహాసభలతో కలిసి పనిచేసిన కమ్యూనిస్టుగా ఆయన ఆచరణ విశిష్టమైనది. ప్రజాజీవితంలో ఉన్న నాయకులు ఒక కీలకమైన చారిత్రక సన్నివేశంలో సిద్ధాంతపరంగా విభేదించే శక్తులతో ఐక్య సంఘటన ఏర్పరచి ఏకతాటిపై ఉద్యమాన్ని ఎలా నిర్మించవచ్చో తన ఆచరణ ద్వారా నిరూపించిన ప్రజాస్వామికవాది 'రావి'. 1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్‌పై పోటీచేసి నెహ్రూకన్నా అధిక ఓట్లతో గెలిచి, పార్లమెంటరీ రాజకీయ రంగంలో చ రి త్ర సృష్టించిన ఖ్యాతి ఆయనకే దక్కింది. ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా తలెత్తిన ప్రజాపోరాటానికి చూపునిచ్చిన జననేతగా ప్రసిద్ధుడు. ఆంధ్ర మహాసభకు అధ్యక్షుడుగా పనిచేశాడు. తెలంగాణ విమోచన తరువాత ఆయన సిపిఐ లో చాలాకాలం పనిచేశారు . రావి నారాయణరెడ్డి విశాలాంధ్ర కోసం ఎంతో శ్రమించారు . నిజాం ప్రభుత్వం మీద ఆయన చేసిన సాయుధ పోరాటం చిరస్మరణీయం. 1946-48 కాలంలో హైదరాబాదు సంస్థానంలో నిజాం పోలీసుల దాష్టీకాన్ని, మతదురహం కారులైన రజాకార్ల ఆగడాలనూ అరికట్టడ్డడానికి అజ్ఞాతంగా ఎన్నో గెరిల్లా దళాలను ఏర్పాటుచేసారు. 1941లో నల్లగొండ జిల్లా చిలుకూరులో జరిగిన ఎనిమిదవ నిజామాంధ్ర మహాసభకు, 1944లో భువనగిరిలో జరిగిన మహాసభకు ఆయనే అధ్యక్షత వహించాడు. భువనగిరి సమావేశాల్లోనే ఆంధ్రమహాసభ అతివాద, మితవాద శిబిరాలుగా చీలిపోయింది. దేశ స్వాతంత్ర్యానికి ముందు సాగిన సాయుధ పోరాటాన్ని వ్యూహాత్మకంగా సమర్థించిన రావి నారాయణరెడ్డి 1947 తరువాతి కాలంలో పోరాటాన్ని కొనసాగించాలనే 'మెజారిటీ' నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలను, సమ సమాజ ఆకాంక్షలతో కలగాపులగం చేయడం వల్లే పార్టీ, 1948 ఫిబ్రవరిలో పోరాటం కొనసాగించాలనే తప్పుడు నిర్ణయం తీసుకుందన్నది ఆయన ప్రగాఢ విశ్వాసం. చరిత్ర ఆయన మార్గమే సరైనదని తీర్పు చెప్పడం విశేషం. కాళోజీ నారాయణరావు ప్రవచించిన 'వేరు తెలంగాణ'ను తాత్వికంగా వ్యతిరేకించడంతో ఆగక, తాను ఎన్నటికీ 'వీరతెలంగాణ' వాదిగానే ఉంటానని చాటిన తెలంగాణ ముద్దుబిడ్డ రావి నారాయణరెడ్డి. తన స్వంత భూమిని 200 ఎకరాలు దానం చేశాడు. 1946-48 కాలంలో హైదరాబాదు సంస్థానంలో మతదురహంకారులైన రజాకార్ల ఆగడాలను అరికట్టడ్డడానికి అజ్ఞాతంగా ఎన్నో గెరిల్లా దళాలను ఏర్పాటుచేసాడు. 1941, 1943 మధ్యకాలంలో భువనగిరిలో జరిగిన పదకొండవ, పన్నెండవ ఆంధ్ర మహాసభలకు వీరు అధ్యక్షత వహించి,ఆ సభను విజయవంతం చేశారు . మహాత్మాగాంధీ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు తన భార్య సీతాదేవితో వెళ్ళి కలిసి తన భార్య ఒంటిపై ఉన్న నగలన్నింటినీ తీసి గాంధీ చేతిలో పెట్టి, హరిజన సేవక సంఘానికి ఇవ్వమని గాంధీజీని అభ్యర్థించాడు. హైదరబాదు సాయుధ పోరాట సమయంలో తన స్వంత భూమి వందల ఎకరాల భూమిని రైతులకు పంచిన ఉదారవాది.నారాయణ రెడ్డి తన 23 ఏళ్ల వయసులో హరిజన సేవాసంఘాన్ని నెలకొల్పి దాని ప్రధాన కార్య దర్శి హోదాలో హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా 100 పాఠశాలలు ప్రారంభించారు, రెండు వసతి గృహాలను నిర్వహించారు .1952లో భారతదేశంలో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి పోటీచేసి నెహ్రూకన్నా అధిక ఓట్లతో గెలిచి పార్లమెంటరీ రాజకీయ రంగంలో చరిత్ర సృష్టించారు .1932లో తక్కర్ బాబా అఖిల భారత హరిజన సేవక్ సంఘ్‌ను స్థాపించారు . హైదరాబాద్ విభాగానికి సరోజినీనాయుడును అధ్యక్షురాలిగా, కార్యదర్శిగా రావి నారాయణరెడ్డిని నియమించారు .1938లో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌ను స్థాపించిన వారిలో రావి ముఖ్యులు. నిజాం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై విధించిన నిషేధం ఎత్తేయాలని అక్టోబరు 24న తొలిబ్యాచ్ సభ్యుడిగా సత్యాగ్రహం చేశారు. 1928లో ఆంధ్రమహాసభ ఏర్పడింది. 1941-44-45ల్లో మూడుసార్లు రావి అధ్యక్షునిగా పనిచేశారు . వితంతు వివాహాలు, అక్షరాస్యతా కార్యక్రమాలను నిర్వహిస్తూనే ఆంధ్రమహాసభను క్రియాశీల రాజకీయ సంస్థగా మలిచాడు. 20 ఎకరాల భూమిని మించి కలిగి ఉండరాదు అని కమ్యూనిస్ట్ పార్టీ తీర్మానించింది. ఆ స్ఫూర్తిని గాంధేయవాది అయిన రావినారాయణరెడ్డి స్వీకరించాడు తనకు సంక్రమించిన భూమిలో 20 ఎకరాలను మాత్రమే ఉంచుకుని 500 ఎకరాలను రైతుకూలీలకు పంచిపెట్టాడు.

రావి నారాయణరెడ్డి నాస్తికుడు . కుటుంబసభ్యులు మందిరానికి వెళ్తే కాదనని ప్రజాస్వామ్యవాది. రావి తన వివాహానంతరం ఒక విల్లు రాశారు . తాను మరణిస్తే తన భార్య వైధవ్య ప్రతీకలను ఆమోదించరాదని, కట్టూబొట్టులతో సలక్షణంగా ఉండాలని కోరారు . ఆమె తన అభీష్టానుసారం జీవించవచ్చునీ రాసారు . భార్య మరణించిన అరవై ఏళ్లకు రావి మరణించారు . తన అస్థికలను గంగానదిలో కలపవద్దని, పొలంలో చల్లితే చాలనీ అన్నాడు. ఆ మేరకు వారసులు పచ్చని పొలాల్లో రావి 'విభూది'ని చల్లారు. హైదరాబాదు లోని బంజారా హిల్స్ నందలి ఒక ఆడిటోరియంకు "రావి నారాయణరెడ్డి స్మారక ఆడిటోరియం కాంప్లెక్స్" గా 2006 లో నామకరణం చేసారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖరరెడ్డి "రావినారాయణ రెడ్డి మెమోరియల్ నేషనల్ ఫౌండేషన్ పురస్కారం" ను కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి అయిన ఎ.బి.బర్ధన్ కు అందజేసారు . 1991, సెప్టెంబర్ 7 న రావి తుదిశ్వాస విడిచారు .

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

# ఉపాధ్యాయులకు ఆదర్శం సర్వేపల్లి జీవితం

## శ్రీ విజేత లో ఘనంగా గురుపూజోత్సవం

## టీచర్స్ ని సన్మానించిన విద్యార్థులు

తాళ్లపూడి, సమయ జ్యోతి సెప్టెంబర్ 6

తత్త్వవేత్త, దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు డా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా తాళ్లపూడి లోని శ్రీ విజేత హై స్కూల్ నందు గురుపూజోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల లోని ఉపాధ్యాయులను సన్మానిస్తూ బహుమతులు అందచేశారు. ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి దేశంలోనే అత్యున్నత స్థాయి రాష్ట్రపతి వరకు ఎదిగిన సర్వేపల్లి జీవితం ప్రతి విద్యార్థికి, ముఖ్యంగా ప్రతి ఉపాధ్యాయునికి ఆదర్శం కావాలని తెలిపారు. పాఠశాల అధ్యాపక బృందం కరెస్పాండంట్ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆలీ, అకడమిక్ ఇంచార్జ్ కె కరుణ, వర్ధన్ రాజు, గంగారత్నం, సలోమి, వెంకట్, విజయ్, సాయి లత, చంద్ర మాలిక, మేరీ కిరణ్మయి, చంద్రిక పాల్గొన్నారు.



# అపుస్మా బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న కరుణ.

తాళ్లపూడి, సమయ జ్యోతి సెప్టెంబర్ 6

ఆంధ్ర ప్రదేశ్ అన్ ఎయిడెడ్ ప్రవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవం 2025 ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డ్ వేడుకల్లో తాళ్లపూడి లోని శ్రీ విజేత హై స్కూల్ లో బయాలజీ టీచర్ గా పనిచేస్తున్న ఎం కరుణ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. కొవ్వూరు శాసన సభ్యులు ఎం వెంకటేశ్వరరావు, అపూస్మా స్టేట్ ప్రెసిడెంట్ తులసి విష్ణు ప్రసాద్, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ రెడ్డి, బాలాజీ, తిరుమల విద్యా సంస్థల అధినేత నున్న తిరుమల రావు ల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో కొవ్వూరు ఏ ఎం సి డైరెక్టర్ కె విజయ కుమార్, మాజీ ఏ ఏం సి చైర్మన్ ఆళ్ల హరిబాబు, అపూస్మా కొవ్వూరు జోన్ ప్రెసిడెంట్ వి వి అనీష్, కార్యదర్శి వెంకటరత్నం, ట్రెజరర్ తీమోతీ రాష్ట్ర ఈ సి మెంబర్ నెల్సన్ ఆంటోనీ, పి ఆర్ కె రాజు జోన్ లో స్కూల్ కరెస్పాండంట్ లు, టీచర్లు పాల్గొన్నారు. శ్రీ విజేత హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న ఎం కరుణ టీచర్ కి అభినందనలు తెలిపారు.



# మిలాద్-ఉన్-నబీ.. వృద్ధాశ్రమంలో అన్నదానం

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 06.

నిర్మల్ ముస్లిం ఏక్తా సొసైటీ ఆధ్వర్యంలో, మానవాళి మొత్తానికి వరప్రదుడిగా అవతరించిన ప్రవక్త మహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినోత్సవం సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు షేక్ ముజాహిద్ మాట్లాడుతూ, ప్రజలు ప్రవక్త మహ్మద్‌ను స్మరించుకోవాలని, ఆయన చూపిన మార్గంలో నడవాలని, ఆయన బోధించిన విధంగా జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు.సీనియర్ జర్నలిస్ట్ ఎం.ఏ.వసీమ్ మాట్లాడుతూ, "ప్రవక్త మహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినోత్సవం సందర్భంగా సొసైటీ ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో పాల్గొన్న ప్రతి సభ్యునికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. వృద్ధులను పోషించడం, సహాయం చేయడం మిలాద్-ఉన్-నబీ ఆత్మలో భాగమని" తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు షేక్ ముజాహిద్, సీనియర్ జర్నలిస్ట్ ఎం.ఏ.వసీమ్, వైస్ ప్రెసిడెంట్లు సాజిద్, అఫ్రోజ్ పాషా ఖాన్, ముసైబ్, కబీర్, ఫాజిల్ హాష్మి, వాజిద్, వృద్ధాశ్రమం ఇన్‌ఛార్జ్ రాము తదితరులు పాల్గొన్నారు.




# ఔట్ సోర్స్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్

జిల్లా లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కి ఔట్సోర్సింగ్ నీటి పారుదల ఇరిగేషన్ ఉద్యోగులు వారి సమస్యలను విన్నవించారు. గత 18 సంవత్సరం నుండి విధులు నిర్వహిస్తున్నామని అన్నారు. మాకు రావాల్సిన వేతనాలు సకాలంలో రావడంలేదని అన్నారు. పెండింగ్ లో ఉన్న వేతనాలను ఖజానాలో జమ చేయాలని కోరారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులకు పేస్కేలు ఇవ్వాలని కోరారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఔట్ సోర్స్ నీటిపారుదల ఇరిగేషన్ ఉద్యోగి కొంగరి భాస్కర్ మంత్రికి వినతి పత్రాన్ని సమర్పించాడు. సమస్యల పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.



# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు గ్రామస్తులు ఘనంగా సన్మానం

సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 06 బజార్ హత్నూర్

బజార్ హత్నూర్ మండలం లోని మోర్కండి గ్రామంలో ప్రాథమిక పాఠశాల లో పని చేస్తున్న రాథోడ్ ఆత్మారం కు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న విషయం తెలుసుకున్న గ్రామస్తులు రాథోడ్ ఆత్మానం ను శాలువ తో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కనిందే ప్రభు, కనిందే జగదీశ్వర్, లొకరే, శ్యామ్ రావు, ఆనంద్ రావు మహేందర్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం.. అధ్యాపకులలకు సన్మానం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల్కొండ మండల కేంద్రం పాండురంగ ఫంక్షన్ హాల్లో శనివారము వేదిక అధ్యక్షులు మండల పరిషత్ అధికారి విజయభాస్కర్ రెడ్డి, ఎంఈఓ బట్టు రాజేశ్వర్ ఆధ్వర్యంలో 24 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు అంకితభవంతో విద్యార్థులకు విద్యాస్ఫూర్తితో బోధనా తరగతులు నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాసు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్, ఎం జె పి ప్రిన్సిపల్ హైమావతి, కేజీబీవీ ఎస్ఓ భవాని, మైనారిటీ స్కూల్ ప్రిన్సిపల్ చందన, ప్రజా సంఘాల ప్రతినిధులు శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్, బోయ నరసయ్య, చంద్రశేఖర్, ప్రవీణ్ కుమార్, రమాదేవి, రాస రవి, ఎస్ రాజేష్ పాల్గొన్నారు.



# ఆరోగ్యం సమస్యతో ఆత్మహత్య చేసుకున్న యువకుడు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి

పట్టణ యాపల్ ప్రాంతానికి చెందిన గంధం వేణు (32) కొంతకాలం నుండి ఆరోగ్యం బాగాలేక ఆలోచిస్తూ బాధపడుతుండేవాడు నా ఆరోగ్యం బాగుపడదని తనలో తను కుమిలిపోయి శుక్రవారం రాత్రి అన్న కు పడుకుంటున్నానని చెప్పి తన గదిలోకి వెళ్లి ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ సంఘటనపై మృతుని అన్న గంధం రమేష్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది.ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ మందమర్రి పట్టణంలోని యాపల్ ఏరియాలో నివసిస్తున్న గంధం వేణు కొంతకాలంగా కాలేయ సంబంధిత వ్యాధితో అనారోగ్యంతో బాధపడుతూ ఉండేవాడని అది భరించలేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడని తల్లిదండ్రులు మరణించడంతో అప్పటి నుండి అతని బాగోగులను అన్నలు, అక్క చూసుకుంటున్నారు. శుక్రవారం రాత్రి మృతుడు తన సోదరుడు గంధం రమేష్‌తో కలిసి భోజనం చేసిన అనంతరం నిద్రపోతానని చెప్పి తన గదిలోకి వెళ్ళాడని శనివారం ఉదయం తన సోదరుడు రమేష్ ఈ ఉదయం ఎంతసేపటికీ వేణు బయటకు రాకపోవడంతో గదిలోకి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడని ఫిర్యాదులు తెలపడం జరిగిందని అన్నారు.



# ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలి

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..- 5వ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలక్షన్ ప్రారంభం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్




ఈ.ఎం.ఆర్.ఎస్. క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కొనరావుపేట మండలం మర్రిమడ్ల నందు గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో 5వ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలక్షన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందరబంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మంత్రి స్థాయిలో నేడు కొనరావు పేట మండలంలో జరుగుతున్న ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలకు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తక్కువ సమయంలో క్రీడ పోటీల నిర్వహణకు మంచి ఏర్పాటు చేసిన అధికారులను సిబ్బందిని మంత్రి అభినందించారు. రాష్ట్ర నలుమూలల నుంచి నేడు 1200 మంది పైగా విద్యార్థులకు క్రీడా పోటీలు జరుగుతున్నాయని, ఇండోర్ %ఽ% ఔట్ డోర్ క్రీడా పోటీలను ప్రణాళిక ప్రకారం పక్కగా నిర్వహించాలని, పిల్లలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా నిబంధనలు ప్రకారం పోటీలు నిర్వహించాలని అన్నారు. ఏకలవ్య పాఠశాలలకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, తాను బాధ్యతలు తీసుకున్న తర్వాత 740 కోట్ల రూపాయలు గిరిజన గ్రామ పంచాయతీలకు విడుదల చేశామని అన్నారు. ప్రభుత్వ విప్ కోరిక మేరకు గిరిజన ప్రాంతాలకు రోడ్ల నిర్మాణానికి అదనంగా 10 కోట్లు రూపాయలు తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలకు మంచి విద్యార్థి అందించాలని లక్ష్యంతో గురుకులాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. గురుకులాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని, అనేకమంది కలెక్టర్, ఎస్పీ లాయర్లు డాక్టర్లు ఇంజనీర్లు వంటి గొప్ప స్థానాలకు ఎదిగారని అన్నారు. దేశం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచన ప్రకారం పిల్లలంతా కలలు కని వాటిని సాకారం చేసుకోవాలని, తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, గురుకులాలో ఉపాధ్యాయులు చెప్పే మాటలు పాటించాలని అన్నారు. చిన్నారులలో ఉన్న సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. ఉపాధ్యాయుల అంతర్గత బదిలీలు, పదోన్నతుల కల్పన, గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల, ప్రతి నియోజకవర్గ పరిధిలో 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం, అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్ ల ద్వారా ప్రత్యేక నైపుణ్యా శిక్షణ అందించడం నువ్వంటే అనేక కార్యక్రమాలను విద్యాశాఖలు ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ముందుకు పోవాలని, క్రీడలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తుందని, క్రీడాకారులకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యత అందిస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాలకు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, మనకు 9 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడకు మరో 10 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలలో విద్యార్థులంతా ఉత్సాహంతో పాల్గొనాలని, మన రాష్ట్రం నుంచి అధికంగా క్రీడాకారులు ఎంపిక చేసి జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనాలని కలెక్టర్ ఆకాంక్షించారు. క్రీడలు ఆడే సమయంలో గెలవడం పోవడం ముఖ్యం కాదని పాల్గొనడం చాలా కీలకమని, క్రీడల వల్ల విద్యార్థులకు మంచి క్రీడా స్ఫూర్తి లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. రాబోయే మూడు రోజుల పాటు ఈఎంఆర్ఎస్ క్రీడ పోటీల సందర్భంగా విద్యార్థులందరికీ మంచి ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. క్రీడ పోటీల నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈఎంఆర్ఎస్ సెక్రటరీ సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ 5వ జాతీయ ఈఎంఆర్ఎస్ స్పోర్ట్స్ సెలక్షన్ మీట్ నేడు జరుగుతుందని, ఇందులో 300 మంది క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రాన్ని జాతీయ ఈఎంఆర్ఎస్ క్రీడ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. గత సంవత్సరం తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపిక చేసిన క్రీడాకారులు అనేక పతకాలు సాధించడం జరిగిందని అన్నారు. నేడు రాష్ట్రంలోని 23 ఈఎంఆర్ఎస్ పాఠశాలల నుంచి 1200 అమ్మది బాలికలు వచ్చారని, 16 రకాల క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని, గెలవడం ఓడటం సహజమని, క్రీడలలో పాల్గొనడం చాలా ముఖ్యమని అన్నారు. ఎవరెస్ట్ శిఖరం అధిరోహించిన మాలావత్ పూర్ణ మాట్లాడుతూ గురువుల పాఠశాలలో చదువుకున్న తాను ఎవరెస్ట్ శిఖరం అధిరోహించడం జరీగిందని అన్నారు. మనం ఎటువంటి పరిస్థితుల్లో ఉన్నా, మనం నిర్దేశించుకున్న మంచి లక్ష్యం సాధన కోసం కృషి చేస్తే సమాజం మొత్తం మనకు సహకారం అందిస్తుందని అన్నారు. లక్ష్యం దిశగా మొదటి అడుగు వేయడం చాలా కీలకమని, మనం ఏదైనా సాధించాలి అనుకుంటే కంఫర్ట్ జోన్ నుంచి బయటకు రావాలని అన్నారు. అనంతరం మంత్రి , విప్, జిల్లా కలెక్టర్ లను స్కూల్ యాజమాన్యం సన్మానం చేశారు. కబడ్డీ క్రీడ పోటీలను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాజు, ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, ఆర్డిఓ రాధా బాయి, విద్యార్థులు ప్రిన్సిపాల్ లు, పిఈటిలు, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఇప్పటికే మూడుసార్లు యూరియా తీసుకెళ్లి.. సీఎంపై వ్యక్తిగత దూషణలకు పాల్పడిన బీఆర్ఎస్ కార్యకర్తపై కేసు నమోదు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



రాష్ట్ర ప్రభుత్వం నుంచి సరఫరా చేసిన యూరియా బీఆర్ఎస్ కార్యకర్త మానుక లక్ష్మణ్ యాదవ్ మూడు సార్లు తీసుకెళ్లి ఇష్టారీతిన ఆరోపణలు చేయడం సరికాదని శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మానుక లక్ష్మణ్ యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాఖ్యలు, వ్యక్తిగత దూషణలు చేశారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు గురువారం ఎస్పై రాహుల్ రెడ్డికి ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో గోదాం వద్ద యూరియా కోసం వచ్చిన రైతుల సమక్షంలోనే అందరూ చూస్తుండగానే ఎల్లారెడ్డిపేట మానుక లక్ష్మణ్ యాదవ్, సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తన కాలికి తొడిగిన చెప్పును ఎత్తి చూపుతూ వ్యక్తి గత దూషణలకు దిగాడని, అతడిపై విచారణ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. ఆయన సీఎంను దూషించిన ఆడియో వీడియో రికార్డులను ఫోటోలను పోలీసులకు ఆయన అందజేశారని, ఎల్లారెడ్డిపేట పోలీసులు లక్ష్మణ్ యాదవ్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మానుక లక్ష్మణ్ యాదవ్ ఇప్పటికే మూడు సార్లు యూరియా తీసుకెళ్లారని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం స్పష్టం చేశారు. యూరియా తీసుకెళ్తూ ఇలా ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేయడం సరికాదని పేర్కొన్నారు.

## కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయాన్ని
# సందర్శించిన మంత్రి సీతక్క

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శనివారం ఆదిలాబాద్ కు విచ్చేసారు.మహారాష్ట్ర లోని వార్ధా లో గల సేవాగ్రామ్ సందర్శనకు వెళ్తూ పట్టణంలోని కైలాష్ గర్ లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్ ను ఆమె సందర్శించారు.ఆమెకు స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కంది శ్రీనివాస రెడ్డి ఘన స్వాగతం పలికారు.పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.ఆమె పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం కాసేపు జిల్లా రాజకీయాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం,స్థానిక ఎన్నికలు తదితర విషయాలపై చర్చించారు.అనంతరం ఆమె తో పాటు కంది శ్రీనివాస రెడ్డి,జీసీసీ చైర్మన్ కొట్నాక తిరుపతి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ కూడా వార్ధా బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ జీవన్ రెడ్డి,నాయకులు గిమ్మ సంతోష్,లోక ప్రవీణ్ రెడ్డి,రావుల సోమన్న యాదవ్,జాంటీ తదితరులు పాల్గొన్నారు.



# పదోన్నతి పొందిన ఉపాధ్యాయుని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 06 బజార్ హత్నూర్**

సిరికొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల పొందిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమంలో భాగంగా ప్రాథమికొన్నత పాఠశాల ఉర్దూ మీడియం ఎస్జీటీ ఉపాధ్యాయులుగా పని చేసిన సయ్యద్ సోహెల్ అలీ స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ పొందిన సందర్భంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిరికొండ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ ఇమామ్, మైనార్టీ చైర్మన్, ఎండి రంజాన్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు నవీన్, ఎ ఎం సి డైరెక్టర్ ప్రకాష్,ఆనంద్, ఆత్మ డైరెక్టర్ జింక మల్లేష్, కంచం లక్ష్మణ్, ఎండి రషీద్, బొడ్డు దత్తాత్రి, మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపిటిసి/జెడ్పిటిసి ముసాయిదా ఓటర్, పోలింగ్ స్టేషన్ జాబితాల ఆవిష్కరణ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల కార్యాలయములో శనివారము ఎంపీడీవో లచ్చాలు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, ఎంపిటిసి/జెడ్పిటిసి ముసాయిదా ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాలను ఆవిష్కరించారు. ఈనెల 8న అభ్యంతరాలు స్వీకరించనున్నట్లుగా పేర్కొన్నారు. ఇదే రోజు మధ్యాహ్నము మూడు గంటలకు రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శులతో అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వినోద్ కుమార్, ఎంపీ ఓ అబ్దుల్ వాజిద్, ఈవో రమేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ఇంటింటికి వినాయకుని లడ్డు ప్రసాదం పంపిణీ.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మున్సిపాలిటీ పరిధి 9 వ, వార్డు విద్యానగర్ లో కొలువుదీరిన వినాయకుడు తొమ్మిది రోజులు పూజలు అందుకున్నది. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకుని లడ్డును కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీరాం నరేష్ యాదవ్ 20016 రూపాయలకు వేలం పాట పాడి లడ్డును కైవసం చేసుకున్నాడు. వినాయకుడి లడ్డు ప్రసాదాన్ని శనివారం రాత్రి ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యానగర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# లక్కీడ్రా తీసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## మొదటి బహుమతి దక్కించుకున్న ఉదయ్ కి కాల్ ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 06 బజార్ హత్నూర్**

ఆదిలాబాద్ పట్టణంలోని అయ్యప్ప గణేష్ మండలి వారు నిర్వహించిన లక్కీ డ్రా తీయడానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముందుగా గణనాథుడిని దర్శించుకొని అనంతరం ప్రజల ముందర పిల్లలతో లక్కీ డ్రా చీటీలను తీసి విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా మొదటి బహుమతిగా స్కూటీ గెలిచిన ఉదయ్ కి స్వయంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి గెలిచిన ఉదయ్ ను సన్మానించి బహుమతిగా గెలిచిన స్కూటీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ లక్కీ డ్రా అనేది అదృష్టానికి సంబంధించి ఉంటుందని బహుమతి దక్కని వారు నిరాశ చెందొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.




# కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి సీతక్క

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శనివారం ఆదిలాబాద్ కు విచ్చేసారు.మహారాష్ట్ర లోని వార్ధా లో గల సేవాగ్రామ్ సందర్శనకు వెళ్తూ పట్టణంలోని కైలాష్ గర్ లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్ ను ఆమె సందర్శించారు.ఆమెకు స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కంది శ్రీనివాస రెడ్డి ఘన స్వాగతం పలికారు.పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.ఆమె పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం కాసేపు జిల్లా రాజకీయాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం,స్థానిక ఎన్నికలు తదితర విషయాలపై చర్చించారు.అనంతరం ఆమె తో పాటు కంది శ్రీనివాస రెడ్డి,జీసీసీ చైర్మన్ కొట్నాక తిరుపతి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ కూడా వార్ధా బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ జీవన్ రెడ్డి,నాయకులు గిమ్మ సంతోష్,లోక ప్రవీణ్ రెడ్డి,రావుల సోమన్న యాదవ్,జాంటీ తదితరులు పాల్గొన్నారు.




# కోతకు గురైన రహదారిని పరిశీలించిన ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

భారీ వర్షాల కారణంగా కప్పల వాగు ఉధృతంగా ప్రవహించడంతో భీంగల్ %-% బడా భీంగల్ మార్గంలో కప్పల వాగుపై ఉన్న హై లెవల్ బ్రిడ్జి ఒక వైపు సదలిపోవడంతో రహదారి కోతకు గురైంది. శనివారం ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.



# ఇప్పటికే మూడుసార్లు యూరియా తీసుకెళ్లి..సీఎంపై వ్యక్తిగత దూషణలకు పాల్పడిన బీఆర్ఎస్ కార్యకర్తపై కేసు నమోదు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం నుంచి సరఫరా చేసిన యూరియా బీఆర్ఎస్ కార్యకర్త మానుక లక్ష్మణ్ యాదవ్ మూడు సార్లు తీసుకెళ్లి ఇష్టారీతిన ఆరోపణలు చేయడం సరికాదని శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మానుక లక్ష్మణ్ యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాఖ్యలు, వ్యక్తిగత దూషణలు చేశారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు గురువారం ఎస్సై రాహుల్ రెడ్డికి ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో గోదాం వద్ద యూరియా కోసం వచ్చిన రైతుల సమక్షంలోనే అందరూ చూస్తుండగానే ఎల్లారెడ్డిపేట మానుక లక్ష్మణ్ యాదవ్, సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తన కాలికి తొడిగిన చెప్పును ఎత్తి చూపుతూ వ్యక్తి గత దూషణలకు దిగాడని, అతడిపై విచారణ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. ఆయన సీఎంను దూషించిన ఆడియో వీడియో రికార్డులను ఫోటోలను పోలీసులకు ఆయన అందజేశారని, ఎల్లారెడ్డిపేట పోలీసులు లక్ష్మణ్ యాదవ్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మానుక లక్ష్మణ్ యాదవ్ ఇప్పటికే మూడు సార్లు యూరియా తీసుకెళ్లారని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం స్పష్టం చేశారు. యూరియా తీసుకెళ్తూ ఇలా ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేయడం సరికాదని పేర్కొన్నారు.



# 8న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో ఈ నెల 8న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని పట్టణంలోని మాతృశ్రీ హాస్పిటల్ లో ఉ. 09 నుంచి మధ్యాహ్నం 02.00 గం.ల వరకు నిర్వహించనున్నారు. ఆపరేషన్ చేయించుకోవాలనుకునే వారు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు, రూ. 220 రక్తం పరీక్ష కోసం చెల్లించాలి. తినడానికి ఒక ప్లేట్, గ్లాస్, రెండు దుప్పట్లు వెంట తీసుకురాగలరు. ఉచిత రవాణా, బోజన వసతి కల్పించడం జరుగుతుంది. ఆపరేషన్ తర్వాత మందులు కంటి అద్దాలు అందజేస్తారని లయన్స్ క్లబ్ వేములవాడ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ కోరారు. పూర్తి వివరాలకు డా.సంతోష్ కుమార్ 90003 02223, లయన్ బచ్చు వంశీకృష్ణ 91776 81744, లయన్ డా.కోయినేని ప్రవీణ్ 97044 28009 సంప్రదించాలి.



# వినాయక నిమజ్జనం సందర్భంగా ఆశా వర్కర్ల విధులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో బాల్కొండ మండల కేంద్రంలో శనివారంతో రెండు రోజులుగా ఆశా వర్కర్లు ప్రజలకు వైద్యపరమైన సేవలు అందించడానికి విధులు నిర్వహించారు.



## ఉచిత కంటి వైద్య శిబిరానికి

# విశేష స్పందన.....

**సమయ జ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్**

సాంగిడి గ్రామంలో సామ రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో 150 మందికి చికిత్స..

భారీ వర్షాల నేపథ్యంలో వివిధ రకాల వ్యాధులు వచ్చే సందర్భాన్ని దృష్టిలో ఉంచుకొని శనివారం లిబేల మండలంలోని సాంగిడి గ్రామంలోలి శ్రీ మోతిజీ మహారాజ్ ఆలయంలో ఎల్ వి ప్రసాద్ వారి సౌజన్యంతో మనిషికి ప్రధానమైనటువంటి కన్నులను దృష్టిలో ఉంచుకొని లియువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలోలి ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



అయితే ఈ ఉచిత కంటి వైద్య పరీక్షకు విశేష స్పందన లభించిం దన్నారు. గ్రామంలో కంటి సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ప్రజలు చిన్న పెద్దలు అందరూ ఈ శిబిరానికి వచ్చే కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.కాగా కంటి చికిత్సలు అవసరమైన వారికి వైద్యులు తమ ఎల్ వి ప్రసాద్ ఆసుపత్రికి రావాలని సూచించారు.అనంతరం ఈ శిబిరాన్ని దృష్టిలో ఉంచుకొనిలియువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు సామ రూపేష్ రెడ్డి మాట్లాడుతూలి గ్రామంలో ఎందురో మంది కంటి సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారనే ఉద్దేశ్యంతో ఎల్ వి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.కంటి శస్త్ర చికిత్స చేయాలంటే నేడు వేల రూపాయలు ఖర్చు చేసేంత స్తోమత లేనందున ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన వారికి కంటి పరీక్షలు చేయించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అందుకే లిఎల్ వి ప్రసాద్ సంస్థని గ్రామానికి తీసుకొచ్చిలి ఈ కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ శిబిరానికి సహకరించిన లిఎల్ వి ప్రసాద్ ఇనిస్టిట్యూట్ వైద్యులు ప్రణయ్,వెంకట్ రమణ,సాయి,ల వారికిలి గ్రామస్తులతో పాటు ఆయన తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందులో అవసరమైన వారికీ కళ్ళ అద్దాలు,ముందులతో పాటు వారి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్స కూడా చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సామ నర్సారెడ్డి,దయాకర్ పటేల్,సుధాకర్,మేకల జితేందర్,మంచికంటి సాయి,దేవన్న, జగదీష్ రెడ్డి,రామ్ రెడ్డి,సతీష్,తదితరులు ఉన్నారు.

## న్యాక్ కుట్టు శిక్షణ కోర్సు ప్రారంభం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని న్యాక్ కేంద్రంలో శనివారం బి.యన్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యాక్ ఏడి డా.రామ్ కిరణ్, మహిళలకు ఒక నెల ఉచిత కుట్టు శిక్షణ కోర్సును ప్రారంభించారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలన్నారు.



## మద్యం మత్తులో బురఖా ధరించి గణేష్

### నిమజ్జనం లో హల్చల్ చేసిన

### నిజామాబాద్ కి చెందిన నసీం బేగం అనే యువతి

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్**

**బ్యూరో సెప్టెంబర్ 06.**

మద్యం మత్తులో బురఖా ధరించి నిజామాబాద్ కి చెందిన నసీం బేగం అనే యువతి గణేష్ నిమజ్జనం లో హల్చల్ చేసింది. ఆమె పై కేసు నమోదు చేయడంజరిగింది అని నిర్మల్ పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్ తెలియ జేశారు. దీనికి సంబంధించి తప్పుడు వార్తలు ఎవరైనా ఫార్వర్డ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



## యూరియాపై ప్రభుత్వ తీరు అనుమానాస్పదం

### ప్రజల్లో కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకత

### మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు

**నిజామాబాద్,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

యూరియా సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు దారితీస్తోందని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. పంటల కొనుగోళ్లకు, ఆ తర్వాత వాటికి ఇవ్వాల్సిన బోనస్‌ను ఎగగొట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే యూరియా సరఫరా చేయడం లేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగం, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత దుర్మార్గమైన ఆలోచన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 21 నెలల్లోనే ప్రజల నుంచి సంపూర్ణ వ్యతిరేకతను మూటగట్టుకుందని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. హామీల వైఫల్యం, నమ్మకద్రోహం ఒక కారణం అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల తీరు, వ్యవహార శైలి మరో ప్రధాన కారణమని పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిపాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిక్షణం కెసిఆర్ పేరు తలుచుకుంటూ అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో జరిగిన ఫిరాయింపులపై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, త్వరలో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని వేముల అన్నారు. స్పీకర్ లేదా ఫిరాయింపుదారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాబోయే ఆరు నెలల కాలంలో ఉప ఎన్నికలు వస్తాయని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. గట్టుదాటిన వారి పదవులు పోయే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌లో ఉన్న ప్రతి కార్యకర్త గర్వంగా చెప్పుకునేలా పరిస్థితి రాబోతోందని అన్నారు. ప్రభుత్వాన్ని నడపడం చేతగాక, గత ప్రభుత్వం అప్పులు చేసిందని కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోందని వేముల మండిపడ్డారు. గత ప్రభుత్వం కేవలం రూ. 2.80 లక్షల కోట్ల అప్పు మాత్రమే చేసిందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. అయితే, ఈ 21 నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 2.20 లక్షల కోట్ల పైగా అప్పులు చేసిందని, ఆ అప్పుతో ఏ ఒక్క సంక్షేమ పథకం లేదా అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని విమర్శించారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తే, ఈ ప్రభుత్వం నెలకు రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తోందని ఆరోపించారు.




## ఆపరేషన్ సిందూర్ మూడ్రోజుల్లో ముగియలేదు

### ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఆసక్తిక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టడం, ముగించడంపై ఆర్మీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్ అందరూ అనుకున్నట్లు- మూడు రోజుల్లోనే ముగిసిపోలేదని, చాలా రోజులు కొనసాగిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. దిల్లీలో 'ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్థాన్' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ద్వివేది మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థాన్‌తో మే 10న యుద్ధం ముగిసిందని మీరు అనుకుంటున్నారు. కానీ కాదు. అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండటంతో.. అది చాలా రోజులు కొనసాగింది. ఆ విషయాలన్నీ ఇక్కడ వెల్లడించలేను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాక్ మద్దతు ఉన్న ఉగ్రవాదులు ఇంకా ఉన్నారని, సరిహద్దు వెంబడి వారి చొరబాటు- ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. భారత్ చేపట్టిన ఆపరేషన్‌లో ఎంత మంది ఉగ్రవాదులు హతమయ్యారో అందరికీ తెలుసన్నారు. ఆపరేషన్ సమయంలో సాయుధ దళాల సహకారాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలను ద్వివేది స్వాగతించారు. డ్రోన్‌లపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం హర్షణీయమన్నారు. భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో పాక్, పీవోకేలోని ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంతో కీలక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజులపాటు- భీకర ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. ఈ క్రమంలో ద్వివేది చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## ఎడ్లబండిపై గణనాథుడి ఊరేగింపు

### ఆదిలాబాద్ పట్టణంలో ఊరేగించిన భక్తులు

**ఆదిలాబాద్,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

గణనాథుడి ఊరేగింపు అంటే.. భారీ వాహనం.. డీజే శబ్దాలు.. ఇది ఇప్పటి -టె-ండ్. కానీ ఒకప్పుడు మాత్రం.. ఎడ్ల బండ్లపై గణనాథులను ఊరేగించేవారు. ఊరంతా డప్పు దరువుల మోత మోగేది. సంప్రదాయబద్ధంగా కొలాట ప్రదర్శనలు నిర్వహిస్తూ.. గణనాథులను ఊరేగించి.. అనంతరం చెరువుల్లో, నదుల్లో నిమజ్జనం చేసేవారు. అయితే అందుకు విరుద్ధంగా కొత్తగా అంటే.. భారీ వాహనాలు, డీజే శబ్దాలకు వ్యతిరేకంగా.. ఎడ్ల బండిపై సంప్రదాయబద్ధంగా గణనాథుడిని ఊరేగించి నిమజ్జనం చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆవరణలో గణనాథుడు 11 రోజుల పాటు- పూజలందుకున్నాడు. ఇవాళ సాయంత్రం ఆ లంబోదరుడిని నిమజ్జనం చేశారు. అయితే ఎడ్ల బండితో పాటు- ఎడ్లను సుందరంగా అలంకరించారు. ఇక ఎడ్ల బండిపై గణనాథుడిని ఉంచి ఊరేగింపు చేశారు. ఎలాంటి హంగు ఆర్భాటాలకు తావివ్వకుండా.. చందా నది వరకు ఎడ్ల బండిపైనే విఘ్నేశ్వరుడిని తరలించారు. అనంతరం చందా నదిలో గణనాథుడిని నిమజ్జనం చేశారు. ఈ గణేశ్ నిమజ్జనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు సురేందర్, నితీష్ కుమార్, రాజేశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రవ్యాప్తంగా నిమజ్జనాలు

### ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనంతో

### పూర్తియని తొలిఘట్టం

### ఉద్యం వరకు నిమజ్జనాలు సాగుతాయన్న డిజిపి

**హైదరాబాద్,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

ఖైరతాబాద్ గణనాథుడి నిమజ్జనం ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రధాన ఘట్టం ముగిసిందని ఆనందం వ్యక్తం చేశారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా నిమజ్జనకార్యక్రమం జరగడంతో ప్రజలతో పాటు, పోలీసుకలు కూడా హర్షం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే నిమజ్జనం ముగిసిన అనంతరం డీజీపీ జితేందర్ మీడియాతో మాట్లాడారు. విజయవంతంగా ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనం ముగిసింది. గత ఐదేండ్ల నుంచి విజయవంతంగా నిమజ్జనం సాగుతుంది. సీనియర్ అధికారుల పర్యవేక్షణలో నిమజ్జన పక్రియ కొనసాగుతుందన్నారు.బాలాపూర్ గణేష్ కూడా నిమజ్జనానికి బయలుదేరింది.. సాయంత్రం 4 గంటల్లోపు బాలాపూర్ గణనాథుడు నిమజ్జనం అవుతుంది. సాయంత్రం ట్యాంక్ బండ్, హుస్సేన్ సాగర్ ప్రాంతాల్లో నిమజ్జనాలకు వినాయకులు తీసుకొస్తున్నారు. ప్రజలు, మండపాల్లో వినాయకుడిని త్వరగా నిమజ్జనానికి తీసుకు రావాలి. పోలీసుల సూచనలు పాటిస్తూ భక్తులు ముందుకు వెళ్ళాలని డీజీపీ సూచించారు. నిమజ్జన పక్రియ నేపథ్యంలో హైదరాబాద్ నగరమంతా పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేశామన్నారు. 8 వేల మంది పోలీసులను ఇతర జిల్లాల నుంచి తెప్పించి భద్రతా ఏర్పాటు- చేశాం. రాచకొండ, హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్‌లో బందోబస్తు పెట్టాం. ఎప్పటికప్పుడు నిమజ్జనాల పక్రియను డీజీపీ ఆఫీసులో, బంజారాహిల్స్ ఐసీసీసీలో మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్ బైంసాలో నిమజ్జనాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. వరంగల్ జిల్లాలో నిన్న నిమజ్జనం పూర్తయింది. రాష్ట్రంలో 1.60 లక్షలు విగ్రహాలు పెట్టారు.. 80వేలు పూర్తయ్యాయి.. 36 వేలు పెండింగ్ ఉన్నాయి.. ఇంకా నిమజ్జనాలు కొనసాగుతున్నయని డీజీపీ తెలిపారు

## స్మార్ట్ ఫోన్ల రాకతో లఘుచిత్రాలకు ఆదరణ

### సామాజిక స్పృహతో పాటు వినోదానికి ప్రాధాన్యం

### మంత్రి నిమ్మల రామానాయుడు

**పాలకొల్లు,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

స్మార్ట్ ఫోన్లు వచ్చాక లఘు చిత్రాలకు విపరీతమైన ఆదరణ పెరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. లఘు చిత్రాలు ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యతను గుర్తు చేయడంతో పాటు- వినోదాన్ని కలిగిస్తున్నాయని చెప్పుకొచ్చారు. శనివారం పాలకొల్లులో జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో నాల్గో అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామానాయుడు మీడియాతో మాట్లాడారు. నేటి యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను, కొత్త ఆలోచనలను వెలికి తీసేందుకు లఘుచిత్రాలు దోహదపడుతున్నాయని ఉద్ఘాటించారు. సాంకేతిక పరిజ్ఞానం తోడవడంతో ఎన్నో అద్భుత లఘు చిత్రాలను ఆవిష్కరిస్తున్నారని చెప్పుకొచ్చారు. లఘు చిత్రాల ద్వారా కొత్త దర్శకులతో పాటు-, నటీనటులు తమ ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పాలకొల్లు నుంచి దాసరి నారాయణరావు, కోడి రామకృష్ణ, అల్లు రామలింగయ్య, అనంత శ్రీరామ్, రేలంగి నరసింహారావు ఇలా ఎందరో కళాకారులు రాణించారని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.సమాజంలో ప్రజలను చైతన్యపరిచి, సామాజిక రుగ్మతలను తొలగించేందుకు లఘు చిత్రాలు వేదికగా నిలుస్తున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సామాజిక బాధ్యతను గుర్తు చేయడంతో పాటు- వినోదాన్ని కలిగిస్తున్నాయని చెప్పారు. నిడివి తక్కువ గల లఘు చిత్రాలు సమాజానికి మంచి సందేశాలు అందిస్తున్నాయి. స్మార్ట్ ఫోన్లు వచ్చాక వీటికి విపరీతమైన ఆదరణ పెరిగింది. చిత్ర పరిశ్రమలో పాలకొల్లు నుంచి దాసరి, కోడి రామకృష్ణ, అల్లు రామలింగయ్య, అనంత శ్రీరామ్, రేలంగి... ఇలా ఎందరో కళాకారులు రాణించారని నిమ్మల రామానాయుడు తెలిపారు.

# శోభాయాత్రలో అపశృతి

## డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిన వ్యక్తి

**నారాయణపేట,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం వినాయక నిమజ్జన ఉత్సవాల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. నృత్యం చేస్తూనే ఓ వ్యక్తి కుప్పకూలాడు. నారాయణపేట పురపాలికలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న శేఖర్(45) గుండెపోటుతో మృతి చెందాడు. నిమజ్జన ఉత్సవాల్లో డ్యాన్స్ చేస్తూ పడిపోయాడు. విషయాన్ని గమనించిన స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు సీపీఆర్ చేసి.. స్థానికుల సాయంతో ఓ ప్రైవేటు- ఆస్పత్రికి తరలించారు. అయితే, అప్పటికే శేఖర్ మృతి చెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

# హోటల్ లాకర్ నుంచి 60 లక్షల నగదు చోరీ

## లాకర్ పగులగొట్టి దోచుకున్న దుండగులు

**మిర్యాలగూడ,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

ఓ హోటల్లోని లాకర్‌లో భద్రపరిచిన రూ.60 లక్షలకు పైగా నగదును దుండగులు దోచుకెళ్లారు. ఈ ఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడలో శనివారం వెలుగులోకి వచ్చింది. డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని హోటల్ వైష్ణవి గ్రాండ్ నిర్వాహకులు గత కొద్ది రోజులుగా తమ వ్యాపారాల ద్వారా వచ్చిన నగదును హోటల్ మొదటి అంతస్తులోని లాకర్‌లో భద్రపరిచారు. శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ఓ దుండగుడు హోటల్‌లోకి ప్రవేశించి.. గది తలుపులు, లాకర్ తాళం పగులగొట్టి నగదు తీసుకెళ్లినట్టు- నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు క్లూస్ టీ-మ్, డాగ్ స్క్వాడ్ బృందాల సాయంతో ఆధారాలు సేకరిస్తున్నట్లు- డీఎస్పీ తెలిపారు. ఒకే వ్యక్తి చోరీకి పాల్పడినట్లు- సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించామని తెలిపారు. విచారణ వేగవంతం చేశామని, త్వరలోనే నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

# సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్‌కు అస్వస్థత

## అపోలోకు తరలించి చికిత్స

**హైదరాబాద్,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ అస్వస్థతకు గురయ్యారు. దీంతో, ఆయనను జూబ్లీహిల్స్ అపోలో ఆసుప్రతికి తరలించారు. ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు- వైద్యులు వెల్లడించారు. శ్రీశైలం దర్శనం కోసం వెళ్లిన ఆయన శనివారం ఉదయం హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది.. ఆయన్ను జూబ్లీహిల్స్???లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన పోలీసు ఉన్నతాధికారులంతా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నా రు.శుక్రవారం నగరానికి చేరుకున్న ఆయన హైదరాబాద్ జోన్ సీబీఐ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. రెండు గంటలకు పైగా సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 1న కేంద్రానికి అధికారికంగా లేఖ రాసింది. ఈ పరిణామం జరిగిన వెంటనే సీబీఐ డైరెక్టర్ స్వయంగా హైదరాబాద్‌కు రావడం హాట్ టాపిక్‌గా మారింది.

# చర్లపల్లిలో మాదకద్రవ్యాల ఫ్యాక్టరీ

## నిఘావేసి పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

పేరుకు లాబొరేటరీ.. లోపల తయారు చేస్తున్నది మాత్రం డ్రగ్స్. ఈ కర్మాగారం చర్లపల్లి ఇండస్ట్రియల్ కారిడార్ లోకెమికల్ ఫ్యాక్టరీ కేంద్రంగా, ఎండీ (మె ఫెడ్రోన్) అనే మాదకద్రవ్యాలను ఉత్పత్తి చేస్తున్నట్లు- గుర్తించారు. ఈ ముఠా నుంచి సుమారు రూ.12 వేల కోట్ల విలువైన నిషేధిత డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నా రు. మహారాష్ట్రకు చెందిన మీరాభయందర్, వసాయివిరార్ పోలీసులు కొన్నా ళ్లుగా ఓ డ్రగ్స్ ముఠాపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో తమ గూఢాచారులను రంగంలోకి దించి వారాల పాటు- రహస్య ఆపరేషన్ నిర్వహించారు. ముఠా మూలాలు హైదరాబాద్ లోని చర్లపల్లిలో ఉన్నట్లు- పక్కా సమాచారం సేకరించారు. ఈనేపథ్యంలో స్థానిక ఫ్యాక్టరీపై మెరుపుదాడి చేశారు.

# నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

## యాదాద్రి సహా ప్రధాన ఆలయాల మూసివేత

**యాదగిరిగుట్ట,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

ఆదివారం రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన, ఉప, అనుబంధ ఆలయాలను మధ్యాహ్నం నుంచి మూసివేయనున్నట్లు- అధికారులు తెలిపారు. నిత్య కైంకర్యాలు, నివేదన ముగించి ఆలయాన్ని మూసివేయనున్నారు. తిరిగి సోమవారం తెల్లవారుజామున 3.30 గంటలకు ఆలయ సంప్రోక్షణ చేసి సుప్రభాతం, బిందె తీర్థం, బాలభోగం, నిజాభి సహస్రనామార్చన నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల లోపు స్వామివారి దర్శనాలకు అనుమతించనున్నారు. ఆ తర్వాత తలుపులు మూసివేయనున్నారు. మధ్యాహ్నం 12, సాయంత్రం 4 గంటలకు నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతాల బ్యాచ్ రద్దు చేశారు. వాహన పూజలు మధ్యాహ్నం వరకే నిర్వహిస్తామని తెలిపారు. వేములవాడ ఆలయం కూడా మూతపడనుంది. మధ్యాహ్నం ఆలయం మూసివేసి సోమవారం తెల్లవారు జామున తెరుస్తామని ప్రకటించారు. తిరుమల, శ్రీశైలం, కనకదుర్గ ఇలా ప్రధాన ఆలయాలన్నీ మూసివేయనున్నారు.

# ముంబైలో ఉగ్ర బెదరింపులు

## నిందితుడిని పట్టుకున్న పోలీసులు

## స్నేహితుడిపై ప్రతీకారం కోసం ఉత్తుత్తి బెదిరింపులు

**ముంబయి,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

దేశ ఆర్థిక రాజధాని ముంబయికి ఉగ్ర బెదిరింపులు కలకలం రేపిన విషయం తెలిసిందే. నగరమంతా మానవ బాంబులను మోహరించామని, వారు 400 కిలోల ఆర్డీఎక్స్‌తో కోటి మందిని చంపేస్తారంటూ వచ్చిన ఒక బెదిరింపు హెచ్చరిక ముంబయి పోలీస్ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించింది. వినాయక నిమజ్జనం వేళ ... ఈ బెదిరింపు మెయిల్ రావడంతో పోలీసులంతా అప్రమత్తమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా భద్రతను కట్టు- దిట్టం చేశారు. ఈ బెదిరింపులపై దర్యాప్తు చేపట్టిన అధికారులు తాజాగా ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు బీహార్‌లోని పాటలీపుత్రకు చెందిన అశ్విని కుమార్‌గా గుర్తించారు. అతడిని నోయిడాలో అరెస్టు చేశారు. తన స్నేహితుడిపై ప్రతీకారం తీర్చుకోవడానికే ఈ బెదిరింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో తెలిసింది. ఫిరోజ్ అనే వ్యక్తి తనపై 2023లో కేసు పెట్టాడని, దీంతో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించినట్లు- నిందితుడు తెలిపాడు. దీంతో కోపంతో రగిలిపోయిన అతడు.. దీనికి ప్రతీకారంగానే ఈ నకిలీ బెదిరింపులకు పాల్పడినట్లు- వివరించాడు. ఈ మేరకు నిందితుడి నుంచి ఏడు మొబైల్ ఫోన్స్, మూడు సిమ్ కార్డ్స్, ఆరు మెమరీ కార్డ్స్ తదితర వస్తువులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముంబై ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ అధికార వాట్సాప్ నంబర్‌కు గత శుక్రవారం ఒక బాంబు బెదిరింపు మెసేజ్ వచ్చింది. తాము పాకిస్థాన్‌కు చెందిన లష్కరే జీహాదీ గ్రూప్‌నకు చెందినవారమని, 14 మంది ఉగ్రవాదులు నగరంలోకి ప్రవేశించారని, అనంత చతుర్దశి సందర్భంగా నగరంలోని 34 చోట్ల 34 మానవ బాంబులను మోహరించామని అందులో తెలిపారు. మానవ బాంబులతో కూడిన పలు వాహనాలను ముంబై నగరమంతా మోహరించామని, వారి వద్ద ఉన్న 400 కేజీల ఆర్డీఎక్స్ వల్ల కోటి మంది మరణిస్తారని మెసేజ్‌లో బెదిరించారు. వెంటనే దీనిపై అధికారులకు సమాచారం ఇవ్వడంతో -క్రై-మ్ బ్రాంచ్ దీనిపై దర్యాప్తు ప్రారంభించింది. యాంటీ- -టె-ర్రరిస్ట్ స్క్వాడ్, ఇతర దర్యాప్తు సంఘాలు కూడా రంగంలోకి దిగాయి. పోలీసులు పలుచోట్ల తనిఖీలు నిర్వహించారు. తాజాగా నిందితుడిని అదుపులోకి తీసుకోవడంతో విషయం తెలిసింది.

# ఉత్తరాది వరదలను జాతీయ విపత్తుగా గుర్తించాలి

## ఆ మేరకు ఆయా రాష్ట్రాల్లో సహాయ,పునరావాలు చేపట్టాలి

## కేంద్రానికి సిపిఎం ప్రధానకార్యదర్శి బేబీ డిమాండ్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

ఉత్తర భారతదేశంలో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి అసాధారణ పరిస్థితిపై సీపీఐ(ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన చేశారు. ఈ భారీ విపత్తును ఎదుర్కోవడంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. సహాయ, పునరావాస చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభావిత రాష్ట్రాలన్నింటిలోనూ సీపీఐ(ఎం) బృందాలు చురుగ్గా పనిచేస్తున్నాయని, ఆయా రాష్ట్రాల్లో సహాయక చర్యల్లో పాల్గొనాలని సీపీఐ(ఎం) తన కార్యకర్తలందరికీ పిలుపునిచ్చింది. బాధిత ప్రజలకు సహాయం అందించడానికి నిధులు సేకరించాలని సీపీఐ(ఎం) పిలుపునిచ్చింది. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ భారీ వర్షాలు, వరదలు మరియు కొండచరియలతో అతలాకుతలమవుతున్నాయని తెలిపారు. ఈ తీవ్ర విపత్తులో ప్రాణనష్టం సంభవించడం పట్ల సీపీఐ(ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పంజాబ్ అత్యంత ప్రభావితమైందని, రాష్ట్రంలోని 23 జిల్లాలు వరదల బారిన పడ్డాయని పేర్కొన్నారు. నివేదికల ప్రకారం, రాష్ట్రంలోని 1655 గ్రామాల్లోని సుమారు 3 లక్షల ఎకరాల పంటలు పాక్షికంగా లేదా పూర్తిగా మునిగిపోయాయని, 4 లక్షలకు పైగా ప్రజలు ప్రత్యక్షంగా ప్రభావితమైనట్లు- పేర్కొన్నారు. అనేక ఆనకట్టల నుండి విడుదల చేయబడిన మిగులు నీటితో పాటు- భారీ వర్షాలు బియాస్, స-÷-లటె-జ్, రావి మరియు ఘగ్గర్ నదులు పొంగిపొర్లాయని తెలిపారు. ఫలితంగా వరద పంజాబ్, హర్యానాలలోని పంటలకు తీవ్ర నష్టం కలిగించిందని తెలిపారు. హర్యానాలో 12 జిల్లాల్లోని 1,402 గ్రామాలలో విస్తరించి ఉన్న దాదాపు 2.5 లక్షల ఎకరాల్లో పంటలు పూర్తిగా నాశనమయ్యాయని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో కుండపోత వర్షం, వరదల కారణంగా వేల ఎకరాల వరి నేలకొరిగిందని, 170 మందికి పైగా మరణించినట్లు- సమాచారముందని తెలిపారు. రాజస్థాన్, ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలలో కూడా విస్తృత నష్టం జరిగిందని పేర్కొన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో 320 మందికి పైగా మరణించడంతో పాటు-, చాలా మంది గల్లంతు అయినట్లు- సమాచారముందని తెలిపారు. ప్రజా మౌలిక సదుపాయాలు, భూమి మరియు ఇళ్ళు, పశువులు, పండ్ల చెట్లు-, నిలబడి ఉన్న పంట వాహనాలు, గోశాలలు భారీగా ధ్వంసం అయ్యాయని తెలిపారు. సిమ్లా మరియు కులులోని ఆపిల్ తోటలు నాశనమయ్యాయని, దాదాపు 25,000 ఎకరాల ఉద్యానవన భూమికి నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు. ఉత్తరాఖండ్ కూడా ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో చాలా మంది గల్లంతు అయినట్లు- నివేదికలు వెలువడ్డాయని తెలిపారు.

# క్రేన్ కిందపడి విశ్రాంత ఉద్యోగి మృతి

**రంగారెడ్డి,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూ గాయత్రి నగర్‌లో విషాదం చోటు- చేసుకుంది. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న విశ్రాంత ఉద్యోగి ప్రసాద్‌బాబు (65) క్రేన్ ఢీకొని మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం... డ్రైవర్ నిర్లక్ష్యంగా క్రేన్ నడపడంతో నడుచుకుంటూ వెళ్తున్న ప్రసాద్‌బాబు.. వాహనం ముందు టైరు తగిలి కిందపడిపోయాడు. ఆ తర్వాత క్రేన్ అతనిపై నుంచి తొక్కుకుంటూ వెళ్లడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన జరిగిన వెంటనే డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం తెలుసుకున్న మీర్‌పేట్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

# పారిపోయిన ఇద్దరు రిమాండ్ ఖైదీల పట్టివేత

**అనకాపల్లి,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

తప్పించుకు పారిపోదాం అనుకున్న వారి ఇద్దరి వ్యూహం ఫలించలేదు. తిరిగి మరలా కటకటాలు లెక్కపెట్టాల్సి వచ్చింది. చోడవరం సబ్‌జైలు నుంచి శుక్రవారం పరారైన ఇద్దరు ఖైదీలు ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. మాడుగుల చోరీ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న బెజవాడ రాము హెడ్ వార్డర్ వీర రాజుపై సుత్తితో దాడి చేయగా.. నక్కా రవికుమార్ హెడ్‌వార్డర్ వద్ద ఉన్న తాళాలు తీసుకున్నాడు. ఇద్దరూ కలిసి ప్రధాన ద్వారం లాక్ తీసి పరారయ్యారు. పంచాయతీ మాజీ కార్యదర్శి నక్కా రవికుమార్ ఫించను డబ్బు కాజేసిన కేసులో రిమాండ్ ఖైదీగా సబ్‌జైలులో ఉన్నాడు. వీరిద్దరినీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని అనకాపల్లి పోలీసులకు అప్పగించారు.

# రిచ్‌మండ్ విల్లాలో అద్భుతం

## రూ.2.32 కోట్లు పలికిన గణేశ్ లడ్డూధర

**హైదరాబాద్,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

నగర శివార్లలోని రిచ్‌మండ్ విల్లాలో గణనాథుడి లడ్డుకు రికార్డు ధర పలికింది. విల్లా సభ్యులు ఏకంగా రూ.2.32 కోట్లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ గేటెడ్ కమ్యూనిటీలో లడ్డు ధర గతేడాది కన్నా భారీగా పలకడం గమనార్హం. గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రిచ్‌మండ్ విల్లాస్ లో ప్రతి యేడాదిలాగే ఈ ఏడాది సైతం గణనాథుని లడ్డు వేలంపాట అందరి దృష్టిని ఆకర్షించింది. గత ఏడాది ఇక్కడ గణపతి లడ్డు వేలంపాటలో రూ.1.87 కోట్లు- పలికిన విషయం తెలిసిందే. ఈసారి 10 కేజీల గణపతి లడ్డు వేలం పాటలో అత్యధికంగా రూ.2.32 కోట్లు- పలికి చరిత్ర సృష్టించింది. వేలం పాటలో కమ్యూనిటీ- సభ్యులు ఈ లడ్డును దక్కించుకోవడం మరో విశేషం. వేలం పాట ద్వారా వచ్చే ఈ డబ్బుతో రిచ్‌మండ్ విల్లా ద్వారా ఏర్పాటు- చేసిన ట్రస్టు తరపున ప్రతియేటా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. అనాథ పిల్లలకు, వృద్ధులకు చేయూత నిస్తున్నామని తెలిపారు. విల్లా సభ్యులందరీ సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# గణేశ ఉత్సవాల బందోబస్తు ఓ అనుభవం

## ఏ పండగ అయినా తొక్కిసలాట రాకుండా చూస్తాం

## ట్రైనీ ఐపిఎస్ అధికారులతో కమిషనర్ సివి ఆనంద్

**హైదరాబద్,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

గణేష్ ఉత్సవాల బందోబస్తు నిర్వహించడం 13వ సారి అని, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నాలుగో సారి అని సివి ఆనంద్ తెలిపారు. శనివారం నేషనల్ పోలీస్ అకాడమీ నుండి 170 మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులతో కమిషనర్ సివి ఆనంద్‌తో ముఖాముఖిగా మాట్లాడారు. సివి ఆనంద్ హైదరాబాద్ నగరంలో 10 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన తన అనుభవాన్ని పంచుకున్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంత సున్నితమైన, విస్తారమైన నగరాల్లో ఒకటని, ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు నివసిస్తున్నారని, అందుకే పండుగల నిర్వహణ చాలా ముఖ్యమని వివరించారు. గణేష్ ఉత్సవాలకు పోలీసులు బందోబస్తు ఎలా నిర్వహిస్తారో వివరిస్తూ, ఈ ఏడాది నిమజ్జనం కోసం చివరి రోజున సుమారు 25,000 విగ్రహాలు వచ్చే అవకాశం ఉందని ఆనంద్ పేర్కొన్నారు. ఇంత భారీ స్థాయిలో జరిగే ఈ ఉత్సవానికి ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా భద్రత కల్పించడం చాలా ముఖ్యమని చెప్పారు. గణేష్ ఉత్సవం, మిలాద్ ఉన్ నబీ, బోనాలు, దసరా నవరాత్రులు, హనుమాన్ ర్యాలీ, శ్రీ రామనవమి ర్యాలీ వంటి పండుగల సందర్భంగా తొక్కిసలాటలు జరగకుండా హైదరాబాద్ పోలీసులు తీసుకుంటున్న కార్యాచరణ ప్రణాళిక, సన్నాహాలు, వ్యూహాలు మరియు ఇతర చర్యల గురించి ఒక పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఆన్‌లైన్ అనుమతి ఫారాలు, విగ్రహాలకు జియోట్యాగింగ్, డ్రోన్‌లు, యాప్‌లు, సిసిటివిల వాడకం, అలాగే మల్టీ-ఏజెన్సీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వంటి సాంకేతికతను పోలీసులు ఎలా వినియోగిస్తున్నారో కూడా కమిషనర్ వివరించారు. ఈ కార్యక్రమంలో రామ్ నివాస్ సేపట్, ఐపీఎస్, కల్మేశ్వర్ సింగేన్వార్, ఐపీఎస్ మరియు పుష్ప, డీసీపీ, పాల్గొన్నారు.

# ప్రశాంతంగా సాగిన నిమజ్జనోత్సవాలు

## గంగ ఒడికి చేరిన బాలాపూర్ గణేశుడు

**హైదరాబాద్,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

భాగ్యనగరంలో గణేశ్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా కొనసాగాయి. హుస్సేన్ సాగర్‌లో.. ప్రసిద్ధ బాలాపూర్ గణేశ్ నిమజ్జన ప్రక్రియ పూర్తయింది. క్రేన్ 12 వద్ద బాలాపూర్ గణపతిని నిమజ్జనం చేశారు. భారీ ఊరేగింపు, కోలాటాలు, నృత్యాల మధ్యచేరుకున్న గణపతిని గంగ ఒడికి చేర్చారు.అనుకున్న సమయానికి ఖైరతాబాద్, బాలాపూర్ గనేశ్‌ల నిమజ్జనం పూర్తయ్యింది. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ట్యాంక్ బండ్‌కు భారీగా గణనాథులు, భక్తులు తరలి వచ్చారు. సచివాలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. సాయంత్రం వాతావరణం చల్లబడటంతో భక్తుల సంఖ్య మరింత పెరిగింది. హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం వైభవంగా సాగుతోంది. నవరాత్రి ఉత్సవాల్లో లంబోదరులకు ఘనంగా పూజలు నిర్వహించిన భక్తులు నిమజ్జనానికి తరలిస్తున్నారు. వివిధ రూపాల్లో ఏర్పాటు- చేసిన విఘ్నేశ్వరుడి విగ్రహాలు బేగంబజార్ నుంచి ట్యాంక్‌బండ్‌కు తరలి వెళ్తున్నాయి. హనుమాన్, నరసింహ, వేంకటేశ్వరుడు, శ్రీకృష్ణుడు, శివుడి రూపాల్లో ఉన్న భారీ గణనాథుడి ప్రతిమలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వినాయక నిమజ్జనోత్సవం వైభవంగా జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలోనే ప్రతిష్ఠాత్మక ఉత్సవాలకు నగరం వేది-కై-ందన్నారు. అర్ధరాత్రి 12 గంటల్లోపు అన్ని విగ్రహాల నిమజ్జనం పూర్తవుతుందని చెప్పారు. శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నట్లు- తెలిపారు. సిబ్బంది కృషి వల్ల అంతా బాగా జరుగుతోందన్న ఆయన.. నిమజ్జనోత్సవంలో పాల్గొన్న సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# ముగ్గురు మంత్రులున్నా ఇక్కట్లే

## రైతులకు యూరియా అందించడంలో విఫలం

## మండిపడ్డ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్

కరీంనగర్,సెప్టెంబర్6(సమయ జ్యోతి):

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా రైతాంగానికి యూరియాను అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్టార్ హోటల్‌లోనే ఉంటూ కాలం వెళ్లదీస్తున్నారని ఒక ప్రకటనలో మండిపడ్డారు. రైతులు యూరియా కోసం తెల్లవారుజాము నుంచే పడిగాపులు కాస్తు , సహనం నశించి ఆందోళనలు చేస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలను ఒప్పించి ఉమ్మడిజిల్లాకు సరిపోయే రీతిలో యూరియాను తెప్పించడంలో జిల్లా మంత్రులు ఫెయిల్ అయ్యారని విమర్శించారు. మంత్రులు జిల్లాను వదిలి హైదరాబాద్ హోటల్‌లో సమావేశాలకే పరిమితమవుతున్నారని ఆరోపించారు. యూరియాను అడిగితే కేంద్రం ప్రభుత్వం ఇవ్వడం లేదని మంత్రులు విఫల సమాధానం చెబుతున్నారని వెల్లడించారు. నెల రోజులుగా రైతులు సాగు పనులు వదిలి, కోడికూయక ముందే సహకార సంఘాల వద్దకు చేరుకొని క్యూ కడుతున్నారు. అయినా దొరకక తీవ్ర నిరాశతో వెనుదిరుగుతున్నారు. సమైక్య రాష్ట్రంలో మాదిరిగానే చెప్పులను లైన్‌లో పెట్టి గంటల తరబడి నిరీక్షిస్తున్నారని మాజీ మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా కొరతకు పరిష్కరించాలన్న సోయి పాలకులకు లేకుండా పోయిందని విమర్శించారు. ఉమ్మడి జిల్లాలో యూరియా కొరతను తీర్చడానికి మంత్రులు చర్యలు తీసుకోవాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.

# పావగఢ్ శక్తి పీఠంలో ఘోర ప్రమాదం

## కార్గో రోప్‌వే వైర్ తెగిపోవడంతో

## ఆరుగురు దుర్మరణం

గాంధీనగర్,సెప్టెంబర్6(సమయ జ్యోతి):

గుజరాత్‌లోని పంచ్‌మహల్ జిల్లాలోని పావగఢ్ శక్తి పీఠంలో ఘోర ప్రమాదం జరిగింది. కార్గో రోప్‌వే వైర్ అకస్మాత్తుగా తెగిపోవడంతో ఆరుగురు మరణించారు. మృతుల్లో ఇద్దరు లిఫ్ట్‌మెన్లు, ఇద్దరు కార్మికులతో పాటు మరో ఇద్దరు ఉన్నారని చెబుతున్నారు. ఈ ప్రమాదం మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో జరిగింది. పంచ్‌మహల్ కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ హరీష్ దుధత్ ఈ సంఘటనను ధృవీకరించారు. ప్రమాదం తర్వాత, మొత్తం ప్రాంతంలో భయాందోళన వాతావరణం నెలకొంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. పావగఢ్ కొండ దాదాపు 800 మీటర్ల ఎత్తులో ఉంది. భక్తులు 2000 మెట్లు- ఎక్కడం ద్వారా లేదా రోప్‌వే ద్వారా ఆలయానికి చేరుకుంటారు. అయితే, శనివారం ఉదయం నుండి రోప్‌వే సేవ మూసివేయబడింది. వస్తువులను తీసుకెళ్లడానికి ఉపయోగించే కార్గో రోప్‌వేలో ఈ ప్రమాదం జరిగింది. పావగఢ్ శక్తి పీఠం మహాకాళి అమ్మవారికి అంకితం ఇవ్వబడింది. ఇక్కడ ప్రతి సంవత్సరం దాదాపు 25 లక్షల మంది భక్తులు దర్శనం కోసం వస్తుంటారు. ప్రమాదం జరగడంతో భక్తులు భయాందోళనకు గురయ్యారు. సాంకేతిక దర్యాప్తు తర్వాతే ప్రమాదానికి అసలు కారణం స్పష్టంగా తెలుస్తుందని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం, మృతుల కుటు-ంబాలకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసులు , అగ్నిమాపక శాఖ బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రాథమిక దర్యాప్తులో ఆరుగురు మరణించినట్లు- నిర్ధారించామని పావగఢ్ ఎస్పీ హరీష్ దుధత్ తెలిపారు. మృతదేహాలను పోస్ట్ మార్టంకు తరలించామని వెల్లడించారు. బలమైన గాలుల కారణంగా, ప్రయాణీకుల భద్రత కోసం రోప్‌వే ఆపరేషన్‌ను కూడా నిలిపివేశారని చెప్పుకొచ్చారు.

# కవిత ఓ కొరివి దయ్యం

## మంత్రి జూపల్లి విమర్శలు

జోగులాంబ గద్వాల,సెప్టెంబర్6(సమయ జ్యోతి):

మాజీ సీఎం కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని అన్న కవిత కూడా ఓ కొరివి దయ్యం అంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని కవితనే చెప్పారని తెలిపారు. తాను ఆనాడు మంత్రి పదవి కోసం బీఆర్ఎస్ పార్టీలోకి రాలేదని పేర్కొన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పాతర వేసిందని విమర్శించారు. కవిత కొంత దాచిపెట్టి.. కొంత మూసిపెట్టి మాట్లాడుతున్నారని జూపల్లి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో 2-ఇబిఔ ఇళ్ల గృహ ప్రవేశం కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో.. మీడియాతో మాట్లాడిన మంత్రి జూపల్లి కృష్ణారావు మాజీ ఎమ్మెల్సీ కవితపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

# నదిలోకి దూకి యువతి ఆత్మహత్య

అనకాపల్లి,సెప్టెంబర్6(సమయ జ్యోతి):

మునగపాక మండలం ఉమ్మలాడ వద్ద దారుణ ఘటన చోటు-చేసుకుంది. శారదా నది వంతెనపై నుంచి దూకి ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. యువతి శారదా నదిలో దూకడాన్ని గమనించిన వాహన దారుడు పోలీసులకు కాల్ చేసి సమాచారం ఇచ్చినట్లు- తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. శారదా నది వంతెనపై ఉన్న యువతి ఫోను, చెప్పులు ఆధారంగా మృతురాలు కీర్తిగా గుర్తించినట్లు- పోలీసులు తెలిపారు. అనకాపల్లిలో భారీ గణపతి ఏర్పాటు- చేసిన ఉత్సవ కమిటీ-కి చెందిన నిర్వహకుడి కుమార్తెగా పేర్కొన్నారు. అయితే యువతి బలవన్మరణానికి కారణాలు తెలియాల్సి ఉందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు వెల్లడించారు.

# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం

## మంత్రి లోకేశ్ స్పష్టం

అమరావతి,సెప్టెంబర్6(సమయ జ్యోతి):

రానున్న 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు-.. ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు- తెలిపారు.సీడాప్ శిక్షణతో జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువతను విద్య, ఐటీ-శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందించారు. సీడాప్ ద్వారా 5 ఏళ్లలో 50వేలమందికి విదేశీ ఉద్యోగాలు లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. గ్రామీణ యువతకు ఇదో గోల్డెన్ అవకాశమని జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువత తెలిపారు. విదేశాల్లో నర్సింగ్ జాబ్ చేయాలనేది తమ కల అని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కలలను సాకారం చేసుకున్నట్లు- వివరించారు. ఆడపిల్లలకు చదువు ఎందుకు అని అందరూ హేళన చేశారని, ఇప్పుడు ఫారిన్ వెళ్తుంటే తమ తల్లిదండ్రులు చాలా గర్వపడుతున్నారని యువతులు హర్షం వ్యక్తంచేశారు. పేద కుటు-ంబం నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగం పొందడం ఆనందంగా ఉందన్నారు.

# సజావుగా వినాయక విగ్రహాల నిమజ్జనం

## నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్

హైదరాబాద్,సెప్టెంబర్6(సమయ జ్యోతి):

వినాయక విగ్రహాల నిమజ్జనం నిరాటంకంగా కొనసాగుతోందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. కీలకమైన ఖైరతాబాద్, బాలాపూర్ గణేశ్ విగ్రహాల నిమజ్జనం సజావుగా పూర్తయిందన్నారు. విగ్రహాల వాహనాలన్నీ రోడ్లపై క్యూలైన్‌లో వస్తున్నాయన్నారు. చిన్న చిన్న శోభాయాత్రలను ప్రధాన విగ్రహాలతో కలిసి పంపిస్తున్నట్లు- చెప్పారు. నిమజ్జనాల కోసం హుస్సేన్ సాగర్ చుట్టూ 40 క్రేన్లు ఉన్నాయన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను ప్రధాన మానిటరింగ్ కేంద్రం నుంచి పరిశీలిస్తున్నట్లు- చెప్పారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మండపాల నిర్వాహకులు మాకు చక్కగా సహకరిస్తున్నారు. వాహనాలన్నీ రాత్రి 11లోపు ట్యాంక్‌బండ్‌కు చేరుకుంటాయని భావిస్తున్నాం. శోభాయాత్రలో డీజేలు వాడకుండా చర్యలు తీసుకున్నాం. రేపు ఉదయంలోపు నిమజ్జనాలు పూర్తవుతాయని భావిస్తున్నాం. రేపు ఆదివారం కాబట్టి ట్రాఫిక్ ఇబ్బందులు రావని భావిస్తున్నాం. రికార్డుల ప్రకారం.. ఇప్పటి వరకు 12,030 విగ్రహాలు నిమజ్జనమయ్యాయి. ఇంకా 4,500 పెద్ద విగ్రహాలు నిమజ్జనం కావాల్సి ఉంది. నిమజ్జనోత్సవంలో ఈసారి ఐటీ- అప్లికేషన్‌తో పాటు- శోభాయాత్రల కవరేజ్‌కు 9 డ్రోన్లు వినియోగించాం' అని సీవీ ఆనంద్ తెలిపారు.

# భక్తులకు పోస్ట్ ద్వారా బద్రీనాథ్,కేదార్‌నాథ ప్రసాదం

డెహ్రాడూన్,సెప్టెంబర్6(సమయ జ్యోతి):

చార్‌ధామ్ యాత్ర కోసం ప్రపంచవ్యాప్తంగా ఏటా లక్షలాది భక్తులు ఉత్తరాఖండ్‌కు తరలివస్తుంటారు. అయితే, నిర్ణీత కాలం మాత్రమే దర్శనాలకు అనుమతిస్తుండడంతో అనేక మంది దర్శించుకునేందుకు అవకాశం ఉండదు. ఆ నేపథ్యంలో బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ- కీలక చర్యలు చేపట్టింది. ఈ రెండు ఆలయాల ప్రసాదాలను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులకు పంపించే ఏర్పాట్లు- చేసింది. బద్రీనాథ్-కేదార్‌నాథ్ ప్రసాదాన్ని దేశంలో ఏ ప్రాంతం వారైనా ఆర్డర్ చేసుకోవచ్చని, స్పీడ్ పోస్టు ద్వారా పంపిస్తామని ఆలయ కమిటీ- వెల్లడించింది. ఇందుకు సంబంధించి తపాలా శాఖతో ఒప్పందం చేసుకున్నట్లు- తెలిపింది. 24 గంటల నుంచి 72 గంటల్లోగా దేశంలో ఎక్కడికైనా పంపిస్తామని, విదేశాల-కై-తే ఆయా దేశాల దూరాన్ని బట్టి చేరుకుంటుందని తెలిపింది. బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆఫీసులను సంప్రదించి ఇంటి నుంచే ప్రసాదాన్ని ఆర్డర్ చేసుకోవచ్చు. విదేశాల్లో ఉన్న వారు కూడా ఈ రెండు ఆలయాల నుంచి ప్రసాదాన్ని బుక్ చేసుకోవచ్చు.

# ఫామ్‌హౌజ్‌లో కెసిఆర్ సుదీర్ఘ చర్చలు

## కెటిఆర్, హరీష్ రావులతో మంతనాలు

గజ్వెల్,సెప్టెంబర్6(సమయ జ్యోతి):

భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లి ఆయనతో ప్రత్యేకంగా భేటీ- అయ్యారు. ఇప్పటికే కేటీఆర్ సహా పలువురు పార్టీ ప్రముఖులు అక్కడ ఉన్నారు. ఇటీవల అసెంబ్లీలో చోటు-చేసుకున్న పరిణామాలు, కాళేశ్వరంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, ఎమ్మెల్సీ పదవికి, భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కవిత రాజీనామా చేయడం తదితర అంశాలపై వీరు చర్చించినట్లు- తెలుస్తోంది. ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో సుదీర్ఘంగా చర్చలు కొనసాగాయి. మాజీ మంత్రులు కేటీ-ఆర్, హరీష్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ- అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నట్లు- తెలుస్తోంది. హరీష్ రావుపై మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై ఆసక్తికర చర్చ జరుగుతున్నట్లు- సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి ప్రభుత్వం అప్పగించిన విషయంపై ఆదివారం కూడా సమావేశాలు కొనసాగే అవకాశం ఉంది. కొద్దిసేపటి క్రితమే.. ఫామ్ హౌస్ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లినట్లు- సమాచారం. అయితే.. ఫామ్ హౌస్‌లోనే హరీష్ రావు, కేటీఆర్ ఉండనున్నట్లు- తెలుస్తోంది. ఈ మేరకు రేపటి సమావేశాల తరువాత మీడియా సమావేశం లేదా ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. అయితే మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై తాజాగా మాజీ మంత్రి హరీష్ రావు స్పందించిన విషయం తెలిసిందే. తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ప్రజల ఆకాంక్షల మేరకే పనిచేయాల్సిన బాధ్యత తనపై ఉందని నొక్కిచెప్పారు. తెలంగాణ అభివృద్ధిలో ఓ కార్యకర్తలాగా తాను పాతికేళ్లు పనిచేశానని వ్యాఖ్యానించారు.తనపై, పార్టీపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనపై చేసిన ఆరోపణలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు. తనపై దిగజారుడు రాజకీయాలు మంచిది కాదని హరీష్‌రావు హితవు పలికారు. ఈ నేపథ్యంలో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో నిర్వహిస్తున్న సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే సమావేశాల అనంతరం బీఆర్ఎస్ ఎలాంటి ప్రకటన చేస్తోంది అనే దానిపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది.

# ఫ్రాన్స్ అధ్యక్షుడికి మోడీ ఫోన్

## ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చ

న్యూఢిల్లీ,సెప్టెంబర్6(సమయ జ్యోతి):

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారంనాడు ఫోన్‌లో మాట్లాడారు. వివిధ రంగాల్లో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో పురోగతిని సమీక్షించారు. ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడే మార్గాలపై కూడా చర్చించారు.మాక్రాన్‌తో సంభాషణల వివరాలను సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అధ్యక్షుడు మాక్రాన్‌తో చక్కటి సంభాషణలు జరిగాయని, వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంపై సమీక్షించామని చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధం సాధ్యమైనంత త్వరలో ముగిసేందుకు చేయాల్సిన ప్రయత్నాలతో సహా పలు అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నామని చెప్పారు. అంతర్జాతీయ శాంతి, సుస్థిరతను పెంపొందించడంలో ఇండియా-ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలక పాత్ర కొనసాగించాలని కూడా నిర్ణయించినట్టు- చెప్పారు. కాగా, 2026 ఫిబ్రవరిలో ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు భారత్ అతిథ్యం ఇవ్వనుంది. ఈ సదస్సుకు హాజరుకావాలని మాక్రాన్‌తో జరిపిన సంభాషణల్లో మోదీ ఆహ్వానించారని, మాక్రాన్ అంగీకరించినందుకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అంతర్జాతీయ శాంతి, సుస్థిరత కోసం ఇరుదేశాలు ఎప్పటికప్పుడు సంప్రదించుకుంటూ, కలిసి పనిచేయాలని కూడా ఉభయనేతలు నిర్ణయించినట్టు- పేర్కొంది. గత నెల రోజుల్లో మోదీ-మాక్రాన్ ఫోనులో సంభాషించుకోవడం ఇది రెండోసారి. ఆగస్టు 21 మోదీకి మాక్రాన్ ఫోన్ చేశారు. ఉక్రెయిన్ యుద్ధం, గాజాలో ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణలపై శాంతియుత పరిష్కారం కనుగొనే విషయంపై చర్చించారు. అమెరికాతో సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో ఈ చర్చలకు ప్రాధాన్యం ఏర్పడింది.

# దండ భాస్కర్ (సిటికేబుల్ టీవీ5 రిపోర్టర్) పార్థివదేహాన్నినివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ సమయ జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 6.

మిర్యాలగూడ టౌన్ ఈదులగూడకు చెందిన ప్రముఖ టీవీ5 రిపోర్టర్ దండ భాస్కర్ గుండెపోటుతో అకాల మృతి చెందటం చాలా బాధాకరమని ఆయన లేని లోటు కుటుంబంలోను ఇటు తీర్చలేనిదని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు తెలిపారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన టీవీ5 సిటీ కేబుల్ రిపోర్టర్ దండ భాస్కర్ శుక్రవారం రాత్రి గుండెపోటుతో స్వర్గస్తులైనారు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఈదులగూడకు చేరుకొని భాస్కర్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.వారి వెంట పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, సాధినేని శ్రీనివాస రావు, ఎండి.షోయబ్,పల్నాటి జానకి రెడ్డి, తిరందాస్ విష్ణు, పునాటి లక్ష్మీనారాయణ,నల్లగంతుల నాగాభుషణ%శీ%,సుదీర్ కుమార్, గణేష్, విలేకరులు తదితరులు ఉన్నారు.



# ఇబ్రహీంపూర్ లో వినాయకుడు ప్రసాదం 25 వేల రూపాయలకు కైవసం చేసుకున్న పరిగి మండల బిజెపి మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అనిత దంపతులు

పరిగి (సమయ జ్యోతి, ప్రతినిధి) సెప్టెంబరు 06

పరిగి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ప్రతిష్టించిన వినాయకుడికి శనివారం బిజెపి పరిగి మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అనిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో 25 వేల రూపాయలకు ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పోల్కంపల్లిలో ఒకే వినాయకుని ప్రతిష్టిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న గ్రామస్తులు...

## వినాయక లడ్డును 70 వేలకు కైవసం చేసుకున్న శివాజీ సేన కమిటీ సభ్యులు

పరిగి (సమయ జ్యోతి, ప్రతినిధి) సెప్టెంబరు 06

పరిగి మండలంలోని పోల్కంపల్లి గ్రామం అన్ని గ్రామాలకు


ఆదర్శంగా నిలుస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో ఒకే వినాయకుని ప్రతిష్టిస్తూ గ్రామస్తులంతా కలిసి వినాయక పండుగను కలిసి కట్టుగా శాంతియుతంగా జరుపుకుంటున్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా శనివారం వేలం పాటలో 70 వేల రూపాయలకు వినాయక లడ్డును శివాజీ సేన కమిటీ సభ్యులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో ఎంపిటిసి, జడ్పిటిసి ఓటర్ల జాబితాను ప్రదర్శించాం : పరిగి ఎంపీడీవో ఏంఏ. కరీం

పరిగి (సమయ జ్యోతి, ప్రతినిధి) సెప్టెంబరు 06

గ్రామాల్లో ఎంపిటిసి, జెడ్పిటిసి ఓటర్ లిస్టు పోలింగ్ స్టేషన్లో ప్రదర్శించామని పరిగి ఎంపీడీవో ఎంఏ. కరీం తెలిపారు. శనివారం పరిగి మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ లిస్ట్ ను పరిగి ఎంపిడివొ సిబ్బందితో కలిసి డిస్ప్లే చేశారు. పరిగి మండలంలో మొత్తం ఎంపీటీసీ లు 11, పోలింగ్ స్టేషన్స్ 56, మొత్తం ఓటర్స్ సంఖ్య 31139 ఉన్నారని అందులో పురుషులు 15488, మహిళలు 15650, ఇతరులు ఒకరు ఉన్నారని ఎంపీడీవో కరీం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.



# మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటేసేందుకు అనుమతి

**విజయవాడ,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

మద్యం కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో ఊరట లభించింది. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు 5 రోజులపాటు- మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తిరిగి ఈనెల 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు రాజమండ్రి సెంట్రల్ జైల్లో లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది. ఈరోజు సాయంత్రం రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి మిథున్ రెడ్డి విడుదల అయ్యారు. ఎంపీ మిథున్‌రెడ్డి రెగ్యులర్ బెయిల్‌పై ఎనిమిదో తేదీన విచారణ జరగనుంది. ఎంపీ మిథున్ రెడ్డికి రాజమండ్రి సెంట్రల్ జైలులో సకల మర్యాదలూ జరుగుతున్నాయి. ఆయన ఉండే జైలు గదిలో 8 ఫ్యాన్లు, జైలుకు వచ్చిన మూడో రోజు నుంచే కూలర్, మినరల్ వాటర్, మంచం, టేబుల్, కుర్చీలు, దుప్పట్లు- మార్చడానికి.. గది శుభ్రం చేయడానికి ఖైదీలు, దోమలు రాకుండా కిటికీలకు దోమ తెరలు సైతం ఏర్పాటు- చేయబడ్డాయి. కోర్టు ఆదేశాలకు మించి అధికారులు సౌకర్యాలు కల్పిస్తున్నారు. వారంలో ఆదివారం తప్ప మిగతా ఆరు రోజులు కుటుంబీకులు, స్నేహితులు, న్యాయవాదులను మిథున్ రెడ్డి కలుస్తున్నారు.



# లిక్కర్ కేసులో కీలక పరిణామం

## ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు

**విజయవాడ,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.. ఈ కేసులో ముగ్గురు కీలక నిందితులకు బెయిల్ మంజూరు చేసింది ఏసీబీ కోర్టు. శనివారం ఈ కేసు విచారణ జరిపిన ఏసీబీ కోర్టు ధనుంజయ్, కృష్ణమోహన్, బాలాజీ గోవిందప్పలకు బెయిల్ మంజూరు చేసింది ఏసీబీ కోర్టు. ఈ కేసులో ఎంపీ మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన కొన్ని గంటల్లోనే ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ క్రమంలో ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు చేసిన కోర్టు రూ.లక్ష చొప్పున 2 పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. ఈ కేసులో మే 13న అరెస్టయిన బాలాజీ గోవిందప్పను, మే 16న ధనుంజయ్, కృష్ణమోహన్‌రెడ్డిలను అరెస్ట్ చేశారు పోలీసులు.లిక్కర్ స్కాం కేసులో ఇప్పటివరకు 12 మందిని అరెస్ట్ చేశారు పోలీసులు.ఈ కేసులో అరెస్టయిన నిందితుల్లో ఇప్పటివరకు నలుగురికి బెయిల్ మంజూరయ్యింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కాం జరిగిందంటూ కేసు నమోదు కావడం ఏపీ రాజకీయాల్లో పెను సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి కూటమి ప్రభుత్వం ముమ్మరంగా దర్యాప్తు చేస్తోంది. లిక్కర్ స్కాం కేసులో కీలక నిందితుడిగా ఉన్న ఎంపీ మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో ఊరట లభించింది. ఇవాళ మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది కోర్టు.

# తిరుమలకు పోటెత్తిన భక్తులు

## నేడు చంద్రగ్రహణంతో

## ఆలయం మూసివేత

**తిరుమల,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

తిరుమలకు భక్తులు పోటెత్తారు. శనివారం వారాంతం కావడంతో భక్తుల రద్దీ బాగా పెరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు- భక్తులతో కిటకిటలాడాయి. బయట 4 కిమీ మేర భక్తులు క్యూ లైన్లలో బారులు తీరి ఉన్నారు . ఉచిత సర్వ దర్శనం భక్తులకు 24 గంటల సమయం పడుతోంది. -టైమ్ స్లాట్ దర్శనం భక్తులకు 7 గంటల సమయం.... 300/ రూపాయల ప్రత్యేక దర్శనం భక్తులకు 5 గంటల సమయం పట్టింది. ఇక శుక్రవారం తిరుమల శ్రీవారిని 69 వేల 531 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 31 వేల 439 మంది భక్తులు తలనీలాలను సమర్పించుకున్నారు. సెప్టెంబర్ 5 వ తేది తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 3.49 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని టీ-టీ-డీ అధికారులు తెలిపారు. ఆదివారం చంద్రగ్రహణం కారణంగా తిరుమల శ్రీవారి ఆలయం మూసివేయనున్నారు. సాయంత్రం 3.30 నుంచి మరుసటిరోజు తెల్లవారుజామున అనగా సెప్టెంబర్ 8వ తారీఖు 3 గంటల వరకు ఆలయాన్ని 12గంటల పాటు- మూసివేయనున్నారు. ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సోమవారం ఉదయం ఆరు గంటల వరకూ స్వామి వారి దర్శనానికి భక్తులను అనుమతించరు. ఆదివారం రోజున శ్రీవాణి టికెట్లను ఆన్ లైన్ లో తీసుకున్న భక్తులను మధ్యాహ్నం 1.30 గంటలకు దర్శనానికి అనుమతిస్తారు. సెప్టెంబర్ 7 ఆదివారం చంద్రగ్రహణం కావడంతో వీఐపీ దర్శనాలకు సిఫార్సు లేఖలను స్వీకరించడం లేదని, ఆలయంలో ఆర్జిత సేవలను రద్దు చేశామని టీటీడీ అధికారులు తెలిపారు.

# జగన్ యూరియా రాజకీయం తగదు

## రైతులకు లోటు లేకుండా

## యూరియా సరఫరా

## మండిపడ్డ టిడిపి అధికార ప్రతినిధి వర్మ

**కాకినాడ,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

రైతుకు కావాల్సినంత యూరియా అందుతున్నప్పటికీ జగన్ కావాలని రాద్ధాంతం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఏపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లాకు 23,359 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా.. ఇప్పటికే 19, 385 మెట్రిక్ టన్నుల యూరియా సొసైటీ-ల ద్వారా అందిందని వివరించారు సత్యనారాయణ వర్మ. శనివారం పిఠాపురంలో వర్మ మీడియాతో మాట్లాడారు. వైసీపీ హయాంలో ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా యూరియాను అమ్ముకునే వారని ఆరోపించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఎమ్మార్పీ రేటు-కే యూరియా అందుతుంటే జగన్‌కు కనిపించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. 2019 నుంచి 2024 వరకు యూరియాను సంపూర్ణంగా రైతులకు అందించని ఘనత వైసీపీదేనని ఆక్షేపించారు. జగన్ హయాంలో ధాన్యం రైతులకు ఏడాది గడిస్తేనే కానీ పైసలు వచ్చేవి కాదని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో నెల రోజుల్లోనే అన్నదాతలకు డబ్బులు అందించి రైతు పక్షపాతిగా సీఎం చంద్రబాబు నిలిచారని మాజీ ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మ పేర్కొన్నారు.

# మద్దతు ధరల కోసం ఆందోళన

## రోడ్డుపై బైఠాయించిన పొగాకు రైతులు

**గుంటూరు,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

న్యాయం చేయాలనీ, పొగాకుకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం పొగాకు రైతులు ప్రత్తిపాడు నియోజకవర్గంలో వట్టి చెరుకూరు మండలం ఐదవ మైలు కొనుగోలు కేంద్రం వద్ద పాత మద్రాసు రోడ్డు పై ఎండలో బైఠాయించి నిరసన తెలిపారు. పొగాకును మద్దతు ధరలకు కొనడం లేదని, ఏవో కారణాలు చెబుతూ రిజక్ట్ చేస్తున్నారని ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. పొగాకు చెక్కుల లోడుతో ఉన్న ట్రాక్టర్లను రోడ్డుకు అడ్డుగా పెట్టి ఆందోళన తెలిపారు. కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న కొత్తగా వచ్చిన బెయర్ నీ మార్చాలని కోరారు. పొగాకు రైతులంతా కాకుమాను నుండి దూరాలనుండి వస్తున్నారనీ, ఖర్చులు పెరుగుతున్నాయని తెలిపారు. పొగాకు చెక్కులు చూసి ఇరవై చెక్కులు ఉంటే ఇరవై చెక్కులను కూడా రిజెక్ట్ చేస్తున్నారని చెప్పారు. కొంత మందికి ఆరు వేల రూపాయలను వేస్తున్నారని, బెయర్‌ని మార్చాలని కోరారు. పొగాకు గిట్టు-బాటు- ధర ఏమిటో ప్రభుత్వమే బోర్డులు పెట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు పై రైతులు బైఠాయించడంతో సుమారు కిలో మీటరు దూరం రెండు వైపుల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.



# మాతృభాషతోచదువు, ఉద్యోగాల అనుసంధానం

## అప్పడే ఇంగ్లీష్ వ్యామోహం తగ్గతుంది

## తూమాటి దోణప్ప

## వర్ధంతి కార్యక్రమంలో వెంకయ్య

**విజయవాడ,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

చదువు, ఉద్యోగాలను మాతృభాషతో అనుసంధానం చేసే దిశగా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ముందుకు కదలాలని, అప్పుడే ఇంగ్లీషుపై వ్యామోహం పోతుందని పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. తద్వారా మన మాతృభాషను పరిరక్షించుకుని, ముందుతరాలకు సగర్వంగా అందించడం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఆచార్య తూమాటి దొణప్ప 30వ వర్ధంతి సందర్భంగా విజయవాడలోని పీబీ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో 'విశిష్ట తెలుగు దిగ్దర్శనం' పుస్తకాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. పుస్తక రూపకర్తలైన చెన్నపురి తెలుగు అకాడమీ సభ్యులు తూమాటి సంజీవరావు, తిరునగరి భాస్కర్‌తో పాటు- పుస్తకంలోని వ్యాసాలు అందించిన రచయితలకు అభినందనలు తెలిపారు. మన జీవన విధానంలో మాతృభాష ఆయువుపట్టు- అని.. తెలుగు సంప్రదాయాలను పునరుజ్జీవం చేయాలని పిలుపునిచ్చారు. జానపద సాహిత్యం మొదలుకుని, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి తదితర విభాగాల్లో ఆచార్య దొణప్ప చేసిన కృషి మహోన్నతమైందని... సాహితీ సవ్యసాచిగా, సాహితీ కృషీవలుడిగా పేరు పొందారన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం తొలి ఉపకులపతిగా దొణప్పని నియమించిన సందర్భంలో తాను అప్పటి సీఎం ఎన్టీఆర్‌ను ఓ మంచి నిర్ణయం తీసుకున్నారని అభినందించానని వెంకయ్యనాయుడు గుర్తు చేసుకున్నారు. ఎంతో మంది మహనీయుల కృషి ఫలితంగా... కేంద్ర ప్రభుత్వం తెలుగుకు ప్రాచీన హోదా ఇచ్చినా, తెలుగు వెలుగులు భావితరాలకు అందకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాచీన తెలుగు హోదా ఫలాలు భవిష్యత్ తరాలకు అందేందుకు తెలుగు వారంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# భ్రష్టు పట్టిన వ్యవస్థలకు పునరుజ్జీవం

## ధనదాహంతో వైద్యరంగం నిధులు దోపిడీ

## స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్

**అమరావతి,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

వైద్య రంగం నిధులను దోపిడి చేసి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తన ధన దాహాన్ని తీర్చుకున్నారని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా భ్రష్టుపడ్డ.. అనేక వ్యవస్థలను తిరిగి స్థాపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తీవ్ర కృషి జరుగుతోందని తెలిపారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అవినీతి దాహానికి బలి అయిపోయిన రంగాలను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వం వల్ల రాష్ట్రంలో వైద్యశాఖ తీవ్రంగా దెబ్బతిన్నట్లు- కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. దాని పర్యవసానాలను కోవిడ్ సమయంలో అందరూ ప్రత్యక్షంగా అనుభవించారని చెప్పుకొచ్చారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రి కాలంలో చంద్రబాబు రాష్ట్రానికి 22 మెడికల్ కాలేజీలు ఏర్పాటు- చేశారని గుర్తు చేశారు. జగన్ రెడ్డి ఐదు సంవత్సరాలలో కేవలం ఐదు కాలేజీలను మాత్రమే తెచ్చారని విమర్శించారు. అవి కూడా నిర్మాణాలు పూర్తి చేయలేదని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి అసంపూర్ణంగా వదిలిపోయిన కాలేజీ నిర్మాణాలను కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని స్పష్టం చేశారు. ఇంకా అదనంగా 10 కొత్త మెడికల్ కాలేజీలను పబ్లిక్-ప్రైవేట్ భాగస్వా మోడల్‌లో అభివృద్ధి చేస్తున్నట్లు- తెలిపారు.అయితే.. 17 మెడికల్ కాలేజీలు తెచ్చానని ఊరువాడా డప్పు కొట్టుకుంటున్న జగన్మోహన్ రెడ్డి రూ.8,480 కోట్లకు గాను కేవలం రూ.1,451 కోట్లు- మాత్రమే ఖర్చు చేశారని ఆరోపించారు. ఇందులో రూ.975 కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం నిధులు అందించిందని పేర్కొన్నారు. జగన్ రెడ్డి నియోజకవర్గం పులివెందుల కాలేజీకి రూ.168 కోట్లు- పెండింగ్ వర్క్స్ ఉన్నాయని తెలిపారు. జాతీయ వైద్య మండలి పాడేరు, మార్కాపూరు, మదనపల్లి, ఆదోని, పులివెందుల్లోని కళాశాలల నిర్మాణాలపై అసంతృప్తి వ్యక్తం చేసిందని ఆయన చెప్పుకొచ్చారు.

# యూరియాపై 9న అన్నదాత పోరు

## వైసిపి కోఆర్డినేటర్ సజ్జల వెల్లడి

**అమరావతి,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

రాష్ట్రంలో నియంతృత్వ పాలన నడుస్తోందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. యూరియా అడిగితే బొక్కలో తోస్తానంటూ సిఎం చంద్రబాబు మాట్లాడతారా? అని ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సజ్జల మీడియాతో మాట్లాడుతూ.. తాడేపల్లిలో ఈ నెల 9 న వైఎస్ఆర్‌పి అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, యూరియా కొరత, రైతాంగ సమస్యలపై నిరసనలకు పిలుపునిస్తున్నామని తెలియజేశారు. ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'అన్నదాత పోరు' పోస్టర్ ని ఆవిష్కరించనున్నామని పేర్కొన్నారు. తొక్కుతాం, నారతీస్తామంటూ రైతులను బెదిరిస్తారా? అని రైతులంటే ఏపి సిఎంచంద్రబాబు నాయుడుకు ఎందుకంత చిన్నచూపు?అని మండిపడ్డారు. ఈ ప్రభుత్వ మెడలు వంచుతామని, రైతులకు యూరియా సరఫరా చేసే వరకు పోరాటం చేస్తామని సజ్జల హెచ్చరించారు. 9న ఆర్ డివో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలు చేపడతామని అన్నారు. యూరియాను టిడిపి నేతలే బ్లాక్ మార్కెట్ కు తరలించుకున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

# ఎట్టకేలకు తాడిపత్రికి చేరుకున్న పెద్దారెడ్డి

**అనంతపురం,సెప్టెంబర్6(సమయ జ్యోతి):**

అనంతపురం జిల్లా తాడిపత్రికి వైసిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేరుకున్నారు. 15 నెలల తర్వాత పెద్దారెడ్డి సొంత ఇంటికి చేరుకున్నారు. ఎన్నికల సమయంలో ఘర్షణల కారణంగా ఆయన తాడిపత్రికి దూరంగా ఉంటున్నారు. సుప్రీం అనుమతులతో పెద్దారెడ్డి తాడిపత్రి చేరుకున్నారు. ఆయన ఇంటి వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు- చేశారు. తాడిపత్రి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పికెట్ ఏర్పాటు- చేశారు. తిమ్మంపల్లిలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పెద్దారెడ్డి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బయలుదేరారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఓడినా గెలిచినా ప్యాక్షనిజం చేస్తామని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ఆయనను తాడిపత్రికి రాకుండా టిడిపి కార్యకర్తలు అడ్డుకుంటు-న్నారు. హైకోర్టు ఆర్డర్స్ ఉన్నప్పటి తనని తాడిపత్రి రానివ్వడంలేదని కేతిరెడ్డి ఘాటు- విమర్శలు చేసిన విషయం తెలిసిందే. గతంలో తాడిపత్రికి కేతిరెడ్డి వచ్చినప్పుడు పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తులు ఆయన ఇంటిని చుట్టు- ముట్టడానికి ప్రయత్నించారు.

# 23 కి మీ ప్రయాణానికి ఒకటిన్నర గంటలు పడుతుంది

**పిట్లం (సమయ జ్యోతి రిపోర్టర్) సెప్టెంబర్ 6**

పిట్లం కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రం నుండి బాన్సువాడ ప్రధాన రహదారి పై 23 కిలోమీటర్లు ప్రయాణానికి ఒకటిన్నర గంటల సమయం పడుతుంది వాహనదారులకు నరకంగా మారింది పిట్లం నుండి వెళ్లే ఈ యొక్క ప్రధాన రహదా రి గుండా వెళ్లాలంటే వాహనదారులు నరకయాతన పడుతున్నారు ఈ యొక్క రోడ్డు ఎలా ఉందో అర్థమైతుంది గుంతలు రోడ్డుకు ఇరువైపులా టేపర్ వలన వాహనదారులు రోడ్డు పక్కకు దిగాలంటే భయపడుతున్నారు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రెండు నెలల క్రితం రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే నిలిపివేయడం వల్ల ఈ దుస్థితి ఏర్పడింది అధికారులు వెంటనే స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుచున్నారు



# పరిగి పట్టణంలో జరిగిన గణేష్ నిమజ్జనోత్సవంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి

**పరిగి (సమయ జ్యోతి, ప్రతినిధి) సెప్టెంబరు 06**

పరిగి పట్టణంలోని బాహార్ పేట్ హనుమాన్ మందిరం వద్ద హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన గణేష్ నిమజ్జనోత్సవంలో ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం గణనాథుల శోభాయాత్రను వీక్షించి, భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కళాకారుల నృత్యాలను ఆస్వాదిస్తూ ప్రజలతో కలిసి ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాస్ టేలర్ సంచలన నిర్ణయం.. రిటైర్‌మెంట్ వెనక్కి..



న్యూజిలాండ్ దిగ్గజ ఆటగాడు రాస్ టేలర్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. తన రిటైర్‌మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు 2021 డిసెంబర్ 30న వీడ్కోలు పలికిన టేలర్ తాజాగా తన నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నాడు. అయితే.. ఈ సారి అతడు న్యూజిలాండ్ తరుపున ఆడడం లేదు. సమోవా అనే పసికూన జట్టు తరుపున బరిలోకి దిగనున్నాడు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా టేలర్ వెల్లడించాడు 'రిటైర్‌మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నాను. సయోటా జట్టుకు ప్రాతినిధ్యం వహించబోతున్నందుకు ఎంతో గర్వపడుతున్నా. ఇదొక గొప్ప పునరాగమనంగా మారుతుందని ఆశిస్తున్నాను. నా వారసత్వం, సంస్కృతి తరుపున ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవం. జట్టుతో కలిసి నా అనుభవాలను పంచుకుంటా.' అని 41 ఏళ్ల టేలర్ శుక్రవారం తెలిపాడు. వెల్లింగ్‌టన్‌కు చెందిన రాస్ టేలర్ 2006లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగ్రేటం చేశాడు. కివీస్ తరుపున 112 టెస్టులు, 236 వన్డేలు, 102 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 44.7 సగటుతో 7683 పరుగులు చేశాడు. ఇందులో 19 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక వన్డేల్లో 47.5 సగటుతో 8607 పరుగులు చేశాడు. ఇందులో 21 శతకాలు, 51 అర్ధశతకాలు ఉన్నాయి. ఇక టీ20ల్లో 26.1 సగటుతో 1909 పరుగులు సాధించాడు. ఇందులో ఏడు అర్ధశతకాలు ఉన్నాయి. టేలర్ 2008 నుంచి 2014 వరకు ఐపీఎల్ ఆడాడు. 55 మ్యాచ్‌ల్లో 25.4 సగటుతో 1017 పరుగులు సాధించాడు. ఇందులో మూడు అర్ధశతకాలు ఉన్నాయి. రాస్ టేలర్ తల్లి సయోవా మూలాలు కలిగి ఉంది. ఆమె వారసత్వంతోనే టేలర్ కు సమోవా పాస్‌పోర్టు కూడా వచ్చింది. అంతర్జాతీయ నిబంధనల ప్రకారం అతడు మరో జట్టు తరుపున ఆడేందుకు నిరీక్షించాల్సిన మూడేళ్ల సమయం పూర్తైంది. 2026లో టీ20 ప్రపంచకప్ టోర్నీ జరగనుంది. ఈ టోర్నీకి సయోవా అర్హత సాధించాలంటే క్వాలిఫయర్స్ టోర్నీ ఆడాల్సి ఉంటుంది. ఆసియా-పసిఫిక్ రీజియన్ తరుపున క్వాలిఫయర్‌లో సమోవా అద్భుత ప్రదర్శన చేయాల్సి ఉంటుంది.

# శ్రేయస్ అయ్యర్‌కు ప్రమోషన్!

### భారత్ ఏ జట్టుకు సారథిగా ఎంపిక

ఆసియా కప్ 2025 జట్టులో చోటు దక్కించుకోని టీమిండియా వెటరన్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కీలక బాధ్యతలు అప్పగించింది. భారత్ ఏ జట్టుకు శ్రేయస్ అయ్యర్‌ను సారథిగా ఎంపిక చేసింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఐపీఎల్ 2024లో అసాధారణ ప్రదర్శన కనబర్చినా.. శ్రేయస్ అయ్యర్‌ను సెలెక్టర్లు పట్టించుకోలేదు. శుభ్‌మన్ గిల్ కోసం అతన్ని భారత జట్టులోకి తీసుకోలేదు. దాంతో సెలెక్టర్లపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. దాంతో తమ తప్పిదాన్ని సరిదిద్దుకునే క్రమంలోనే శ్రేయస్ అయ్యర్‌కు భారత్-ఏ జట్టు సారథ్య బాధ్యతలు అప్పగించారనే వాదన వినిపిస్తోంది.అనధికారిక టెస్టలతో పాటు వన్డేలు ఆడేందుకు ఆస్ట్రేలియా-ఏ జట్టు భారత పర్యటనకు రానుంది. లక్నోలోని ఏక్‌నా స్టేడియంలో రెండు అనాధికార టెస్టలతో పాటు కాన్పూర్‌లో మూడు అనధికారిక వన్డేల్లో ఇరు జట్లూ తలపడతాయి. ఆస్ట్రేలియా-ఏ జట్టుతో రెండు అనధికారిక టెస్టలు ఆడే భారత్-ఏ జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది.ఈ జట్టు సారథ్య బాధ్యతలను శ్రేయస్ అయ్యర్‌కు అప్పగించింది. ధ్రువ్ జురెల్ అతనికి డిప్యూటీగా వ్యవహరించనున్నాడు. కేఎల్ రాహుల్‌తో పాటు మహమ్మద్ సిరాజ్ రెండో అనధికారిక టెస్ట్ ఆడుతారని పేర్కొంది. లక్నో వేదికగా సెప్టెంబర్ 16 నుంచి ఈ అనధికారిక టెస్టలు ప్రారంభం కానున్నాయి. 16 నుంచి 19 మధ్య తొలి అనధికారిక టెస్ట్, సెప్టెంబర్ 23 నుంచి 26 మధ్య రెండో అనధికారిక టెస్ట్ జరగనుంది. ఆసియాకప్ 2025 జట్టులో చోటు దక్కని శ్రేయస్ అయ్యర్.. దేశవాళీ క్రికెట్ ఆడుతున్నాడు. దులీప్ ట్రోఫీలో 2025లో వెస్ట్ జోన్‌కు ఆడుతున్న అయ్యర్.. తొలి ఇన్నింగ్స్‌లో 28 బంతుల్లో 25 పరుగులే చేసి వెనుదిరిగాడు. రుతురాజ్ గైక్వాడ్(184) భారీ శతకంతో రాణించగా.. యశస్వి జైస్వాల్(4) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. వెస్ట్ జోన్‌కు సారథిగా వ్యవహరిస్తున్న శార్దూల్ ఠాకూర్(64) హాఫ్ సెంచరీతో రాణించాడు. జగదీశన్, రజత్ పటీదార్ కూడా మెరుగైన ప్రదర్శన చేశాడు.



# చరిత్ర సృష్టించడానికి అర్ష్‌దీప్ సింగ్ రెడీ



**ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో ప్రారంభమవుతుంది. భారత జట్టు తమ తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న ఆతిథ్య జట్టుతో ఆడనుంది. ఈ టోర్నమెంట్‌లో పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌పై అందరి దృష్టి ఉంటుంది. ఎందుకంటే అతను టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఒక ముఖ్యమైన రికార్డుకు చేరువలో ఉన్నాడు. ఇప్పటికే 99 వికెట్లు తీసిన అర్ష్‌దీప్.. మరో ఒక వికెట్ సాధిస్తే, ఈ ఫార్మాట్‌లో 100 వికెట్లు తీసిన మొదటి భారతీయ బౌలర్‌గా చరిత్ర సృష్టిస్తాడు.ప్రస్తుతం భారత టీ20ఐ వికెట్ల చార్ట్‌లో అర్ష్‌దీప్ సింగ్ తర్వాత యుజ్వేంద్ర చాహల్ 96 వికెట్లతో, హార్దిక్ పాండ్యా (94), జస్ప్రీత్ బుమ్రా (89) ఉన్నారు. మూడు అంకెల మార్క్‌ను చేరుకోవడం ద్వారా అర్ష్‌దీప్.. భారత బౌలింగ్ చార్ట్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకుంటాడు. ఈ లెఫ్ట్ హ్యాండ్ ఫాస్ట్ బౌలర్‌కు మరో అరుదైన రికార్డు సాధించే అవకాశం కూడా ఉంది. ఈ ఆసియా కప్‌లో అతను 100 వికెట్ల మార్క్‌ను చేరుకుంటే, ప్రపంచంలోనే ఈ ఘనత సాధించిన అత్యంత వేగవంతమైన పేసర్‌గా నిలుస్తాడు. ప్రపంచవ్యాప్తంగా రషీద్ ఖాన్ (అఫ్గానిస్థాన్), సందీప్ లమిచానే (నేపాల్), వనిందు హసరంగా (శ్రీలంక) మాత్రమే అతని కంటే ముందు ఈ ఘనత సాధించారు. అర్ష్‌దీప్ ఈ ఘనత సాధించిన నాల్గవ ఫాస్ట్ బౌలర్‌గా నిలుస్తాడు. అర్ష్‌దీప్ అరంగేట్రం చేసినప్పటి నుంచి, అతను ముఖ్యమైన సందర్భాలలో టీమ్ ఇండియాకు ప్రధాన బౌలర్‌గా నిలిచాడు. అతను ఆడిన 63 టీ20ఐ మ్యాచ్‌లలో 18.3 సగటుతో 99 వికెట్లు తీసుకున్నాడు. మ్యాచ్ ఆరంభంలో, డెత్ ఓవర్లలో బౌలింగ్ చేయగల అతని కెపాసిటీ అతన్ని భారత జట్టుకు చాలా ముఖ్యమైన ఆస్తిగా మార్చింది. ఈ ఆసియా కప్‌లో ముఖ్యంగా సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో జరిగే బ్లాక్‌బస్టర్ మ్యాచ్ వంటి హై-ప్రెజర్ మ్యాచ్‌లు ఉండనున్నాయి. అర్ష్‌దీప్ చరిత్ర సృష్టించి భారత క్రికెట్‌కు మరో అద్భుతమైన అధ్యాయాన్ని జోడిస్తాడేమోనని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.**

# ఆసియా కప్ 2025 కోసం భారత జట్టు

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, రింకు సింగ్.స్టాండ్?బైలు: యశస్వి జైస్వాల్, ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్.





# వరుసగా మూడోసారి ఫైనల్‌కు దూసుకెళ్లినాస్

2025 యూఎస్ ఓపెన్?లో టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ పోరాటం ముగిసింది. తాజాగా జరిగిన పురుషుల సింగిల్స్? సెమీఫైనల్?లో ప్రపంచ నంబర్ 2 కార్లోస్ అల్కరాస్?ను ఢీ కొట్టిన జకోవిచ్ 6-4, 7-6 (4), 6-2 తేడాతో ఓడిపోయాడు. దీంతో జకోవిచ్ యూఎస్ ఓపెన్ నుంచి నిష్క్రమించాడు. అసాధారణ పోరాటంతో మ్యాచ్?లో నెగ్గిన అల్కరాస్ ఫైనల్?కు దూసుకెళ్లాడు. కాగా, అల్కరాస్?కు ఇది వరుసగా మూడో గ్రాండ్? స్లామ్ ఫైనల్? కావడం విశేషం. ఈ సెమీస్?లో 22 ఏళ్ల అల్కరాస్? పూర్తి ఆధిపత్యం సాధించాడు. తొలి సెట్?లోనే జకోవిచ్?ను 6- 4తేడాతో ఓడించి లీడ్?లోకి దూసుకెళ్లాడు. ఇక రెండో సెట్?లో ఇద్దరూ నువ్వా నేనా అన్నట్లు సాగింది. ఈ సెట్?లో జకోవిచ్ బాగా పోరాడాడు. అల్కరాస్?కు అంత ఈజీగా ఇవ్వలేదు. దీంతో గేమ్ టై బ్రేక్?కు వెళ్లింది. అయినప్పటికీ పట్టు వదలని అల్కరాస్ ఈ సెట్?నూ 7-6 (7/4) తో గెలుచుకున్నాడు. రెండో సెట్? హోరాహోరీగా సాగగా, మూడో సెట్ మాత్రం వన్?సైడ్?గా సాగిపోయింది. తొలి రెండు సెట్లలో ఉన్న అదే జోరును అల్కరాస్ కొనసాగించాడు. దీంతో ఆఖరి సెట్?లో అతడికి జకోవిచ్ నుంచి ఎలాంటి పోటీ ఎదురుకాలేదు. ఈ సెట్?ను అల్కరాజ్ 6-2 తేడాతో ఈజీగా గెలుచుకొని, ఫైనల్స్?కు దూసుకెళ్లాడు. కాగా, అల్కరాస్ ఈ ఫైనల్?లో స్థానం సాధించిన తొలి ప్లేయర్?గా నిలిచాడు. అలాగే ఫైనల్?లో జనిక్ సినర్?తో అల్కరాజ్? తలపడనున్నాడు. మరోవైపు, పురుషుల సింగిల్స్?లో రెండో సెమీస్?లో జనిక్ సినర్ (ఇటలీ)- ఫెలిక్స్ (కెనడా) పోటీపడ్డారు. ఈ మ్యాచ్?లో జనిక్ సినర్ అద్భుత విజయం నమోదు చేశాడు. అతడు ఫెలిక్స్?పై 6-1, 3-6, 6-3, 6-4 తేడాతో విజయం సాధించాడు. ఈ మ్యాచ్?లో తొలి సెట్ నెగ్గిన సినర్, రెండో సెట్?లో తడబడ్డాడు. ఈ రౌండ్?లో ఫెలిక్స్ 3-6తో నెగ్గాడు. ఆ తర్వాత రెండు వరుస సెట్లలో సినర్ అధిక్యం ప్రదర్శించాడు. ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా రెచ్చిపోయాడు. ఫలితంగా చివరి రెండు సెట్లను 6-3, 6-4 తేడాతో గెలుచుకున్నాడు. దీంతో ఫైనల్?కు అర్హత సాధించాడు. అతడు అల్కరాస్?తో టైటిల్ పోరులో ఆడనున్నాడు. ఈ ప్రతిష్ఠాత్మకమైన ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 07న జరగనుంది.కాగా, ఈ మ్యాచ్?కు ముందు జకోవిచ్ అరుదైన ఘనత సాధించాడు. 38ఏళ్ల వయసులో 14వసారి యూఎస్ ఓపెన్ సెమీస్?కు అర్హత సాధించాడు. ఈ క్రమంలో అత్యధికసార్లు ఈ ఘనత సాధించిన జిమ్మీ కానర్స్ (14) రికార్డును సమం చేశాడు. దీంతోపాటు ఒకే కేలండర్ ఇయర్?లో నాలుగు గ్రాండ్?స్లామ్స్? సెమీస్ ఫైనల్స్?కు అర్హత సాధించిన ప్లేయర్?గానూ జకోవిచ్ రికార్డు కొట్టాడు.ఒకే కేలండర్ ఇయర్?లో నాలుగు గ్రాండ్?స్లామ్స్? సెమీస్ ఫైనల్స్?కు అర్హత సాధించడం జకోవిచ్?కు ఇది ఏడోసారి. అయితే ఈ ఘనత సాధించిన అత్యంత పెద్ద వయస్కుడు జకోవిచ్? కావడం విశేషం. ఈ ఘనత సాధించిన నాటికి జకోవిచ్ వయసు 38 ఏళ్ల 94 రోజులు.



# మొదటివాళ్లు తెలుగు ప్రేక్షకులే..

## కొత్తలోక సక్సెస్ ఈవెంట్‌లో కళ్యాణి ప్రియదర్శన్

మలయాళ మొట్టమొదటి ఫీ మేల్ సూపర్ హీరో సినిమాగా వచ్చి థియేటర్లను షేక్ చేస్తున్న తాజా మలయాళ ప్రాజెక్టు 'కొత్త లోక చాప్టర్ 1 చంద్ర' డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో చెన్నై భామ కళ్యాణి ప్రియదర్శన్ , నస్లేన్ హీరోహీరోయిన్లుగా నటించారు. ఆగస్టు 28న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ నిర్మాతలకు కాసుల పంట పండిస్తోంది. 35 కోట్ల రూపాయల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం రూ.120 కోట్లపైగా కలెక్షన్లతో దిశగా దూసుకెళ్తోంది. సక్సెస్‌ఫుల్‌గా స్క్రీనింగ్ అవుతున్న నేపథ్యంలో చిత్రయూనిట్ హైదరాబాద్‌లో సక్సెస్ ఈవెంట్ ఏర్పాటు చేశారు. ఈవెంట్‌లో కళ్యాణి ప్రియదర్శన్ తెలుగులో మాట్లాడి అందరిలో జోష్ నింపింది. ఈవెంట్‌లో మాట్లాడుతూ..నాపై అమూల్యమైన ప్రేమ చూపించిన మొదటివాళ్లు తెలుగు ప్రేక్షకులు. అది నేనెప్పటికీ మరిచిపోలేనంది.'ఇన్ని రోజుల తర్వాత ఇలా మీ అందరినీ కలవడం ఆ ప్రేమను మళ్లీ మీ దగ్గరి నుంచి పొందిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. మీరంతా లోక సినిమాను అద్భుతమైన తెలుగు సినిమాలా ఆదరిస్తున్నారు. అది మా అందరికీ ఎంతో సంతోషంగా ఉంది. ఇలాంటి కథలు ఇంకా చాలా వచ్చాయి. మాకు ఇంత సూపర్ హిట్ ఇచ్చిన తెలుగు ప్రేక్షకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని' చెప్పుకొచ్చింది. కళ్యాణి ప్రియదర్శన్ తెలుగు స్పీచ్‌కు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.



# రామ్ గోపాల్ వర్మ గురించి సందీప్

మాట్లాడుతూ.. ఆయన ఎన్నో విషయాల్లో నాకు గురువు. ఆయన చిత్రాలు చూసి తెలియని విషయాలు నేర్చుకున్నా. 'సత్య' సినిమా 50, 60 సార్లు చూశాను. అది చూసే ఎడిటింగ్ నేర్చుకున్నా అని చెప్పారు. నేను ఇప్పటి వరకూ చూసిన సినిమాల్లో 'బాహుబలి 2' ఇంటర్వెల్ హైలైట్. దానికి మించిన ఇంటర్వెల్ సీన్ ఇప్పటి వరకూ లేదు. అది చూసి నా స్టూడియోకు వచ్చి 'అర్జున్ రెడ్డి' ఇంటర్వెల్ సీన్ చూశాను. ప్రేక్షకులకు నచ్చుతుందా లేదా అని ఒక్క నిమిషం భయం వేసింది. ఇంటర్వెల్ కూడా గొప్పగా ఉండాలని రాజమౌళి నిరూపించారు. 'అర్జున్‌రెడ్డి' -ట్రైలర్ విడుదలయ్యాక ప్రేక్షకుల స్పందన చూసి నాకు ధైర్యం వచ్చిందని చెప్పారు. ఇక 'స్పిరిట్' సినిమాలో ప్రభాస్ రెండు విభిన్న పాత్రల్లో కనిపించ నున్నారని సమాచారం. ఇందులో ఒక పాత్ర పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ కాగా, రెండోది ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో మాఫియా డాన్. ఈ మాస్ మిక్స్ క్యారెక్టర్స్‌తో సినిమా హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందనుంది. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి హిట్స్ ఇచ్చిన సందీప్ నుంచి ఇది మరో బిగ్ బ్లాక్ బస్టర్ అవుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ ఇతర సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. మారుతి దర్శకత్వంలో చేస్తున్న ది రాజా సాబ్ చిత్రం 2026 సంక్రాంతికి రిలీజ్ కానుంది. మరోవైపు ఫౌజీ (హను రాఘవపూడి డైరెక్షన్‌లో) చిత్ర షూటింగ్ శరవేగంగా సాగుతోంది. 'స్పిరిట్' కోసం సందీప్ రెడ్డి పెట్టిన కండిషన్ ప్రకారం, ప్రాజెక్ట్ ప్రారంభమైన తర్వాత ప్రభాస్ వేరే సినిమా చేయకూడదు. ప్రభాస్ దీనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు- సమాచారం. అందుకే షూటింగ్ షెడ్యూల్స్ అందుకు అనుగుణంగా ప్లాన్ చేస్తున్నారు.

# పుష్ప-3 ఖచ్చితంగా ఉంటుంది


## సైమా వేడుకల వేదికపై సుకుమార్

అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'పుష్ప. అవార్డులు, రివార్డులను సొంతం చేసుకున్న ఈ మూవీ దుబాయ్ వేదికగా జరిగిన 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' సైమా లోనూ సత్తా చాటింది. అత్యధిక నామినేషన్లు దక్కించుకున్న 'పుష్ప 2'.. ఏకంగా ఐదు విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. ఉత్తమ నటుడు (అల్లు అర్జున్), ఉత్తమ నటి (రష్మిక), ఉత్తమ దర్శకుడు (సుకుమార్), ఉత్తమ సంగీత దర్శకుడు (దేవి శ్రీప్రసాద్), ఉత్తమ గాయకుడు (శంకర్ బాబు) విభాగాల్లో 'పుష్ప 2'కు అవార్డులు దక్కాయి. మరోవైపు 'పుష్ప3: ది ర్యాంపేజ్' పేరుతో మూడో భాగం రానున్నట్లు- గతంలో పోస్టర్ విడుదలైన విషయం తెలిసిందే. అయితే, ఆ తర్వాత ఎలాంటి అప్‌డేట్ లేదు. అసలు 'పుష్ప 3' ఉంటుందా.. ఉండదా అన్న అనుమానాలకు సైమా వేదికగా సుకుమార్ క్లారిటీ- ఇచ్చారు. వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'పుష్ప 3' కచ్చితంగా ఉంటుందిగా..' అన్నారు. దీంతో అల్లు అర్జున్ అభిమానులు సంబర



పడుతున్నారు. తాజాగా ఉస్తాద్ భగత్ సింగ్‌కు ఒక పాట షూట్ చేశారు. అది విని పవన్ కల్యాణ్ ప్రశంసించారు. నాకు షేక్‌హ్యాండ్ ఇచ్చి 'అదరగొట్టావ్.. నీ పాటతో చాలా రోజుల తర్వాత నాలో డ్యాన్స్ చేయాలనే కోరిక కలిగించావ్' అని అన్నారు. ఆ మాటకు గాల్లో తేలిపోయానని దేవి శ్రీ ప్రసాద్ అన్నారు. మహేశ్ - రాజమౌళి ప్రాజెక్ట్ (ఎస్-ఎస్ఎంబి29) కోసం ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. త్వరగా విడుదలవ్వాలని నేనూ ఎదురుచూస్తున్నా. కానీ మన చేతుల్లో ఏమీ లేదు. అంతా రాజమౌళి చేతుల్లోనే ఉందని సుధీర్ బాబు అన్నారు. నేను ప్రభాస్‌తో చేయనున్న ప్రాజెక్ట్ కోసం అందరూ వేచి ఉండండి. ఆయన డేట్స్ ఇవ్వగానే మొదలు పెట్టేస్తాం. మోక్షజ్ఞతో చేయనున్న సినిమా గురించి నిర్మాతలు ప్రకటించే వరకూ నేను రివీల్ చేయను అని ప్రశాంత్ వర్మ అన్నారు. పెద్ది సినిమా 50 శాతం పూర్తయింది. రామ్ చరణ్ అద్భుతంగా చేశారు ఇప్పటి వరకూ చూడని చరణ్‌ను ఈ సినిమాలో చూస్తారని రత్నవేలు తెలిపారు. నన్ను అభిమానించే ఆడియన్సే నాకు స్ఫూర్తి. నేను ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో అడుగులు వేస్తున్నాను. మీ అందరి సపోర్ట్ ఎప్పటికీ ఇలానే ఉండాలని కోరుకుంటున్నా. మరింత కష్టపడి పని చేస్తానని మీకు ప్రామిస్ చేస్తున్నానంటూ భాగ్య శ్రీ బోర్సే అన్నాఉ. గతేడాది విడుదలైన సినిమాల్లో నాకు 'హనుమాన్', 'కల్కి 2898 ఏడీ', 'లక్కీ భాస్కర్' నచ్చాయని నిహారిక తెలిపింది.

# మరో ప్రాజెక్ట్‌కు అల్లరి నరేశ్ శ్రీకారం




ఒకవైపు ఆల్కాహాల్ సినిమాను విడుదలకు సిద్ధం చేస్తునే మరో కొత్త సినిమాను ప్రారంభించాడు అల్లరి నటుడు నరేష్. తన కెరీర్‌లో 65వ సినిమాగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్ నేడు పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. ఈ చిత్రం పౌరాణిక హాస్యభరిత కథాంశంతో రూపొందుతున్నట్లు- చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమా ప్రారంభోత్సవానికి పలువురు సినీ ప్రముఖులు హాజరుకాగా.. యువ నటు-డు అక్కినేని నాగ చైతన్య క్లాప్ కొట్టాడు. దర్శకుడు బాబీ కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. తొలి షాట్‌కి దర్శకుడు వి.ఐ. ఆనంద్ దర్శకత్వం వహించారు. దర్శకులు వశిష్ట, విజయ్ కుమార్, మరియు రామ్ అబ్బరాజు స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందజేశారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ చిత్రానికి చంద్రమోహన్ సి దర్శకుడు కాగా, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దంమరియు అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై లెమన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడిగా చైతన్ భరద్వాజ్, ఎడిటర్‌గా ఛోటా కె. ప్రసాద్ వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరికొత్త పాత్రలో కనిపించనున్నట్లు- సమాచారం.






# అట్టహాసంగా సైమా అవార్డుల వేడుక

సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' సైమా వేడుక దుబాయ్‌లో అట్టహాసంగా జరుగుతోంది. డ్యాన్స్‌లతో తారలు సందడి చేశారు. 2024 సంవత్సరంలో విశేష ప్రతిభ కనబరిచిన తెలుగు, కన్నడ నటీనటులు అవార్డులను సొంతం చేసుకున్నారు. మొదటి రోజు తెలుగు, కన్నడ చిత్రాలకు అవార్డులు అందజేశారు. 2024 సంవత్సరంలో విశేష ప్రతిభ కనబరిచిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కార ప్రదానం చేశారు. పుష్ప-2, కల్కిఔశ) చిత్రాలకు నాలుగు విభాగాల్లో అవార్డులు వరించాయి. సైన్స్ ఫిక్షన్ జానర్‌తో తెరకెక్కి ప్రేక్షకుల్ని కొత్త లోకంలోకి తీసుకెళ్లిన 'కల్కి 2898 ఏడీ' ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఉత్తమ నటు-డిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా రష్మిక అవార్డులు సొంతం చేసుకున్నారు. ఉత్తమ దర్శకుడిగా సుకుమార్,. ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవి శ్రీప్రసాద్ నిలిచారు. ప్రైడ్ ఆఫ్ తెలుగు సినిమా విభాగంలో వైజయంతీ మూవీస్ అధినేత అశ్వినీదత్ పురస్కారం అందుకున్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685